

19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

సోమవారం 19-01-2026 పేజీలు : 17


## పందాలు నిర్వహించడంలో పోటీపడ్డ
# కూటమి నాయకులు

- చోడపల్లి వెంకటాపురం భారీగా కోడి పందాలు గుండాటలు
- పందాలలో పది కోట్లు పోగొట్టుకున్న ప్రజలు
- కూటమి నాయకులు మధ్య బయటపడ్డ విభేదాలు
- మద్యం విక్రయాల్లో కూడా అదనపు వసూళ్లు
- కోట్లాది రూపాయలు చేతులు మారిన పట్టిరుకోని పోలీసులు

(వార్త 2వ పేజీలో)



# వైభవంగా అప్పన్న తెప్పోత్సవం

- విద్యుత్ కాంతుల నడుమ వరాహ పుష్కరిణిలో హంసవాహనంపై విహరించిన సింహాద్రుడు
- ముఖ్య అతిథిగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- భక్తులను మైమరపించిన హైదరాబాద్ "ఈషా డాన్స్ అకాడమీ" నృత్య ప్రదర్శన

3వ పేజీలో



# పర్యాటకం.. ప్రైవేటార్పణం.!

2వ పేజీలో



- ఓ అండ్ ఎం పేరుతో ప్రైవేటు చేతికి పర్యాటక ప్రాజెక్టులు
- ఆదాయాన్నిచ్చే హరిత హెూటల్స్‌ను కట్టబెట్టే ఆలోచనలు
- రాష్ట్రంలో 30.. జిల్లాల ఆరు హెూటళ్ల లీజులకు ప్రణాళికలు
- కొత్త ప్రాజెక్టు ఏర్పాటుకు స్థలాల కేటాయింపునకు చర్యలు
- ఇప్పటికే స్థలాల వివరాలను పరిశీలిస్తున్న టూరిజం అధికారులు



# ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. మహా శక్తి

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు

- నర్సీపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి..
- విగ్రహావిష్కరణ రూ. 7.95 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



2వ పేజీలో

# పండగలోనూ తీవ్ర నిరుత్సాహం



6వ పేజీలో

- కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలకూ అన్యాయం
- పండగ ముందే మద్యం ధరలు పెంచిన చంద్రబాబు
- భూముల విలువలూ భారీగా పెంపు
- షాక్ కొట్టేలా రిజిస్ట్రేషన్ ఛార్జీల మోత

: ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బొత్స సత్యనారాయణ

# పర్యాటకం.. ప్రైవేటూర్పణం.!

**విశాఖపట్నం, జనవరి 18, మేజర్‌న్యూస్:** పర్యాటక ప్రాజెక్టులు ప్రైవేటు చేతుల్లోకి వెళ్లనున్నాయి. కీలకమైన ప్రాజెక్టులను సైతం ప్రైవేటుకు అప్పగించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అతిథ్య హోటళ్లను లీజుల పేరుతో బయట సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. బంగారు గుడ్లను పెట్టే బాతును ఒక్కసారి కోసేసి.. టూరిజం శాఖను నిర్వీర్యం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. జిల్లాలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పర్యాటక శాఖ పరిధిలో నడుస్తున్న 30 హరిత హోటల్స్‌ని ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్(ఓ అండ్ ఎం) పేరుతో కట్టబెట్టాలని చూస్తున్నారు. ఇందుకు సంబంధించి కొద్ది రోజుల క్రితం విజయవాడలో సమావేశం కూడా నిర్వహించినట్లు సమాచారం. రెస్టారెంట్లు, గదులు, బార్లు, సమావేశమందిరాలు.. ఇలా ప్రైవేట్ హోటల్స్‌కి తీసిపోని విధంగా.. పర్యాటకులకు అందుబాటు ధరలతో ఉండే హరిత రిసార్ట్స్ తాళాలు ప్రేవేట్ వ్యక్తుల చేతిలో పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం కారణంగా సుమారు 1000 మందికి పైగా సిబ్బంది రోడ్డున పడనున్నారు.




### ఆదాయాన్నిచ్చే హరిత..

ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆద్వర్యంలో నడిచే హరిత్ రిసార్ట్స్, హోటళ్లు లాభాల్లోనే ఉన్నాయి. ఈ హోటళ్లు దాదాపుగా ప్రతి జిల్లాలోను ఉన్నాయి. వీటి ద్వారా వచ్చే ఆదాయంతోనే టూరిజం కార్పొరేషన్ వివిధ ప్రాజెక్టులకు నిధులు వెచ్చిస్తోంది. ఈ హోటళ్లపై కొంత మంది ప్రైవేటు వ్యక్తుల కన్ను పడింది. వీటిని లీజు పేరుతో హస్తగతం చేసుకోడానికి పావులు కదుపుతున్నారు. ఇందుకు కొంత మంది ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు సైతం సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధమైన్నట్లు తెలుస్తోంది. ఏపీలో పర్యాటక భవిష్యత్తు అభివృద్ధిలో భాగంగా.. రాష్ట్రంలో ఉన్న 30 హరిత హోటల్స్, రిసార్టులను ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని నిర్ణయించారు. దీనిపై విజయవాడలో నిర్వహించిన రహస్య సమావేశంలో ఏయే హోటల్‌కు ఎంత ఆదాయం వస్తుంది ఎక్కడెక్కడ ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి. వంటి అంశాలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చినట్లు సమాచారం.

### ఉమ్మడి విశాఖలో ఆరు హోటళ్లు

ఉమ్మడి విశాఖలో ఆరు హరిత రిసార్టులు, హోటళ్లు ఉన్నాయి. ప్రధానంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఐదు, విశాఖ నగరం ఎంవీపీ కాలనీలో ఒక హోటల్ ఉంది. వీటిని కూడా ప్రైవేటుకు అప్పగించేందుకు ఆలోచన చేస్తున్నారు. అల్లూరి జిల్లాలో మయూరి రిసార్ట్, జంగిల్ బెల్స్ టైడా, అనంతగిరి రిసార్ట్స్, అరకు వ్యాలీ రిసార్ట్స్, లంబసింగితో పాటు విశాఖలో హరిత యాత్రి నివాస్ ఉన్నాయి. వీటిలో మొత్తంగా 241 ఏసీ, నాన్ ఏసీ గదులు ఉన్నాయి. అలాగే లంబసింగి మినహా మిగిలిన వాటన్నింట్లో రెస్టారెంట్లు ఉన్నాయి. అలాగే లంబసింగి, అరకులో మినహా అన్నింట్లోను బార్ సిట్టింగ్ కూడా అందుబాటులో ఉంది. అదే విధంగా అనంతగిరి, అరకు, ఎంవీపీ కాలనీలో ఉన్న హోటళ్లలో వంద మందికి పైగా సామర్థ్యం వేడుకల నిర్వహణకు అనుగుణంగా కన్ఫరెన్స్ హాల్ సదుపాయం కూడా ఉంది. సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు వంద శాతం, ఏప్రిల్ నుంచి జూన్ వరకు 70 నుంచి 80 శాతం ఆక్యుపెన్సీలో రిసార్టులు నడుస్తున్నాయి. అటువంటి రిసార్టు/హోటళ్లను ప్రైవేటు పరం చేయడానికి అడుగులు వేస్తుండడం పట్ల సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పర్యాటక శాఖకు ఆదాయ వనరుగా ఉన్న ఈ హోటళ్ల ప్రైవేటు పరం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పలువురు కోరుతున్నారు.

### రోడ్డున పడనున్న 1000 మంది..

హరిత రిసార్టులు, హోటళ్లు ఒక్కో ప్రాజెక్టులో 50 నుంచి 75 మంది వరకు ఉద్యోగులు, కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో అత్యధిక శాఖ మంది కాంట్రాక్టు ఉద్యోగులు కాగా, 40 శాతం అవుట్ సోర్సింగ్, 10 శాతం మంది రెగ్యులర్ ఉద్యోగులున్నారు. ఒక వేళ 30 హోటల్స్‌ను ప్రైవేట్‌కు కట్టబెడితే.. దాదాపు 1000 మందికి పైగా ఉద్యోగులు రోడ్డున పడే ప్రమాదం ఉంది.

### ఇక అన్నీ ప్రైవేటుకే..

టూరిజంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలను కూడా ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీనిపై ఇప్పటికే జిల్లా పర్యాటక శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పర్యాటక శాఖ ఆధీనంలో ఉన్న భూముల వివరాలను సేకరిస్తున్నారు. ఇప్పటికే కొన్ని భూములు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. కొన్ని కోర్టు కేసుల్లో ఉన్నాయి. మిగిలిన వాటిలో పర్యాటక ప్రాజెక్టు కోసం లీజులకు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

# ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. మహా శక్తి

**నర్సీపట్నం, జనవరి 18, మేజర్‌న్యూస్:** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు కేవలం ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక మహా శక్తి అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిగట్టం బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరుకాగా, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. రూ. 7.95 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు.నర్సీపట్నం అగ్నిమాపక కేంద్రం నుంచి నాతవరం మండలం గన్నవరపు మెట్ట వరకు సుమారు 17 కిలోమీటర్ల మేర రోడ్ల మరమ్మతుల కోసం రూ. 7.2 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే, ఉత్తర వాహిని సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నిధుల కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయిన కళ్యాణ మండపం నిర్మాణానికి వి.ఎం.ఆర్.డి.ఏ నిధులు రూ. 75 లక్షలు మంజూరు కావడంతో, ఆ పనుల పునఃప్రారంభానికి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. నర్సీపట్నంలో ఆసుపత్రి, డిగ్రీ కళాశాల వంటి ఎన్నో అభివృద్ధి పనులకు ఎన్టీఆర్ ఎంతగానో సహకరించారని గుర్తుచేసుకున్నారు. పౌరాణికమైనా, సాంఘికమైనా ఏ పాత్ర వేసినా అందులో పరకాయ ప్రవేశం చేసి మెప్పించిన గొప్ప నటుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే (అతి తక్కువ సమయంలోనే) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ప్రపంచ చరిత్రలో ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, ఆస్తిలో సగభాగం హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రూ. 400 కోట్లతో నర్సీపట్నాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని స్పీకర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, కార్యదర్శి లాలం కాశీ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, జడ్పీటీసీ రమణమ్మ, స్థానిక మండల నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమిలి లో అర్ధరాత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని తరలించిన అధికారులు

- అనుమతి లేకపోవడంతో తరలించినట్లు చెబుతున్న అధికారులు
- లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండా తరలించినట్లు చెబుతున్న అధికారులు

**భీమిలి, జనవరి 18, మేజర్‌న్యూస్:** విశాఖ జీవీఎంసీ భీమిలి జోన్ కాపుల దిబ్బడు పాలెం పరిధిలో కె నగరపాలెం జంక్షన్ వద్ద జీవీఎంసీ పార్కులో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని అధికారులు అర్ధరాత్రి మరొక చోటకు తరలించారు. జీవీఎంసీ పార్కులో ఎప్పటినుండో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని టిడిపి నేతలు అనుకుంటున్నారు. అందులో భాగంగా కొద్ది రోజుల క్రితం రాత్రి సమయంలో కరెంట్ కట్ చేసి ఎన్టీఆర్ విగ్రహాన్ని జీవించి పార్కులో ఏర్పాటు చేశారు. జాతీయ నాయకుల విగ్రహం



పక్కన రాజకీయ నాయకుల విగ్రహం పెట్టడం సరికాదని, అలా అయితే తమ మేము కూడా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులకు తెలియజేయడంతో, ఎటువంటి లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండా జీవీఎంసీ పార్క్ నుండి ఎన్టీఆర్ విగ్రహాన్ని అర్ధరాత్రి జీవీఎంసీ అధికారులు తరలించారు. శనివారం ఉదయం నుండి రాత్రి వరకు ఇరుపార్టీ నేతల మధ్య వాగ్వాదం తలెత్తడంతో రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు చొరవ తీసుకొని ఎన్టీఆర్ విగ్రహాన్ని తరలించారు.

## పందాలు నిర్వహించడంలో పోటీపడ్డ

# కూటమి నాయకులు



**అచ్యుతాపురం, జనవరి 18, మేజర్‌న్యూస్:** యలమం చిలి నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన కూటమి అంతర్గత విభేదాలు సంక్రాంతి సంబరాల సందర్భంగా బహిరంగ వర్గపోరుగా బయటపడ్డాయి. కూటమిలో ఉన్న రెండు పార్టీలు వేర్వేరు ప్రాంతాల్లో పోటీగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడంతో రాజకీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాంబిల్లి మండలం వెంకటా పురంలో జనసేన, అచ్యుతాపురం మండలం చోడపల్లిలో తెలుగుదేశం పార్టీ భారీగా సంక్రాంతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గత ఏడాది రామన్నపాలెం పరిధి లోని ఒక లేఅవుట్లలో జనసేన నాయకుల ఆధ్వర్యం లో కోడిపందాలు, పేకాట, లాటరీ బల్లలు, మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరిగిన విషయం అప్పట్లో తీవ్ర చర్చకు దారితీసింది. తెలుగుదేశం కార్యకర్తలకు సరైన ప్రాతి నిధ్యం ఇవ్వలేదన్న అసంతృప్తితో ఈ ఏడాది రెండు పార్టీలు విడివిడిగా జూదాలు నిర్వహించారు. ఇటీవల ఎలమంచిలిలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ పప్పుల చలపతిరావు జనసేన ఎమ్మెల్యేపై చేసిన తీవ్ర వ్యాఖ్యలు కూటమిలో చీలికను మరింత బలపరిచా యని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న స్థానిక ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని బహిరంగంగా చర్చ జరుగుతోంది. సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, పేకాట, లాటరీ బల్లలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, డీఎస్పీ విష్ణుస్వరూప్ పలుమార్లు హెచ్చరించినప్పటికీ, చోడపల్లి, వెంకటాపురం గ్రామాల్లో బహిరంగంగానే జూదం కొనసాగింది. మహిళల వ్యతిరేకత రాకుండా ఉండేందుకు ముగ్గుల పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆ వెనుకపరంగా భారీ స్థాయిలో కోడిపందాలు జరిపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పందాల్లో కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు, మద్యం విక్రయాల్లో 180 ఎంఎల్ బాటిల్ పై అదనంగా రూ.50 వసూలు చేసి కూటమి నాయకులు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పోలీసులు ఈ వ్యవహారాలపై కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చిన్న గ్రామాల్లో చాటుమాటుగా పందాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తున్న పోలీసులు, చోడపల్లి, వెంకటాపురం వంటి ప్రాంతాల్లో జరుగుతున్న బహిరంగ జూదంపై చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఇటువంటి దుశ్చర్యలు చేపట్టడం వలన అమాయక ప్రజలు రోడ్డున పడిపోతున్నారు. ఎన్నో కుటుంబాలు చిన్న భిన్నం అయిపోతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు జూద క్రీడలపై కఠిన చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలు మనుగడకు బారీ ప్రమాదం వాటిల్లనుంది. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న తీర్థ మహోత్సవాల మాత్రం ఎటువంటి కోడి పందాలు లాటరీ జరుపుకున్నా పోలీసులు తీవ్రంగా చర్యలు తీసుకుంటారు అదేవిధంగా కోటమ్మ నాయకులు సంక్రాంతి మూడు రోజుల ప్రజల సొమ్మును దారాధత్తంగా సుమారుగా 8 కోట్ల నుండి 10 కోట్ల వరకు అమాయక ప్రజల సొమ్మును కూటమి నాయకులు కోడిపందాలు గుండాటా బల్లలు ద్వారా ప్రజల సొమ్మును కాజేశారని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అయితే లాటరీ బల్లల్లో డబ్బులు పోగొట్టుకొని వారి వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, వాహనాలు, అక్కడే ఉన్న లాటరీ బల్లవారికే తాకట్టు పెట్టి మరి లక్షల్లో పోగొట్టిన సంఘటన చోటు చేసుకున్నాయి.. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇటువంటి ప్రత్యేక బరులు ను ఏర్పాటు చేసి ప్రజాధనాన్ని పెద్దలు పాలు అయ్యే విధంగా చేస్తున్నా కూటమి నాయకులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీనికి తోడు పోలీసులు పెట్టిన కేసులు మరి వింతగా ఉన్నాయి. పోలీసులు కేసు పెట్టిన వారిలో కోడిపందాలు గాని లాటరీ బల్లలో ఆడటం కానీ తెలియని యువకులు పై కేసులు పెట్టడం విచిత్రంగా ఉందని గ్రామస్తులు పోలీసులపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు నిజంగా ఆడేవారిని ఏమీ అనలేక ఒక్కొక్కరికి 2000 చొప్పున ఇచ్చి వారిపై కేసు నమోదు చేయించారు.. హైకోర్టు జారీ చేసిన విధంగా సంక్రాంతి సంబరాల్లో ఎక్కడ కోడిపందాలు లాటరీ పర్మిషన్ లేదని తెలియ జెప్పిన అమాయకులపై పోలీసులు ఫోటోలు తీసుకొని కేసులు నమోదు చేశారు ఒకవేళ కోర్టు వారికి శిక్ష విధిస్తే వారి కుటుంబ సభ్యులను ఎవరు పోషిస్తారు అని తీవ్రంగా విమర్శలు అయితే వస్తున్నాయి ఈ విధంగా కూటిమి నాయకులు చేస్తున్న పనులవల్ల ప్రభుత్వం పై ప్రజలలో తీవ్రవ్యతిరేకత వస్తుంది.





## రౌడీ షీటర్ల సత్ ప్రవర్తన కలిగి ఉండాలి

సి ఐ వాసు నాయుడు



**ఆనందపురం, జనవరి 18, మేజర్‌న్యూస్:** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాల్లో ఉన్న రౌడీ షీటర్లకు ఆదివారం సీఐ సిహెచ్ వాసునాయుడు కౌన్సిలింగ్ ఇచ్చారు. స్థానికపోలీస్ స్టేషన్ లో జరిగిన ఈ కౌన్సిలింగ్లో రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకోవాలని సమాజ సేవలో ప్రజల వద్ద మంచి పేరు తెచ్చుకోవాలని రౌడీయిజాన్ని పక్కనపెట్టి నేరాలకు దూరంగా ఉండాలని చెప్పారు మీరు సమాజంలో ఒక మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్న నాడు మీ కుటుంబ సభ్యులు, పిల్లలు సమాజంలో తలదించుకునే పరిస్థితులు ఉండవన్నారు. అనంతరం రౌడీ షీటర్లు చేత ఎటువంటి నేరాలకు పాల్పడమని ప్రతిజ్ఞ చేయించారు.

## 11 వ వార్డు లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**- కాకి గంగరాజు ఆధ్వర్యంలో- హాజరైన ఎమ్మెల్యే వెలగపూడి**



**ఆరిలోవ, జనవరి 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11 వ వార్డు, ఆరిలోవ లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, సినీ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని 11 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగరాజు( క్యాటరింగ్ రాజు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు , రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాకి గంగరాజు , నాయకులు, కార్యకర్తలు తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగ రాజు తన సొంత నిధులతో 300 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ, వెయ్యిమందికి మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గంగరాజును ఎమ్మెల్యే , వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో 11 వ వార్డు టిడిపి అధ్యక్షులు ముగడ రాజారావు, సీనియర్ నాయకులు మూది అప్పారావు, గాడి సత్యం, కృష్ణంరాజు, జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు సారిపల్లి రాము, బిజెపి మహిళా నాయకురాలు సుబ్బలక్ష్మి ,పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె.కలిశా,పేపర్ నాయుడు రేఖా జ్యోతి, పచ్చిపాల శ్రీను, ఎస్.కె. బేగం సీత, కార్యకర్తలు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 13 వ వార్డులో ఎన్టీఆర్ కు ఘన నివాళులు

**- కార్పొరేటర్ కెల్లా - ఏడువాక**



**ఆరిలోవ, జనవరి 18, మేజర్‌న్యూస్ :** విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి , నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి ని 13వ వార్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ తో కలసి వార్డులో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసి అందులో ముఖ్యంగా రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని పేదలకు అందించిన ఘనత ఆయనకే ఎన్టీఆర్ కు దక్కిందన్నారు. అనంతరం వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఏర్పాటు చేసిన పండ్లు, రొట్టెలను వృద్ధులకు, పిల్లలకు, కార్యకర్తలకు అందజేశారు.

# వైభవంగా అప్పన్న తెప్పోత్సవం



**సింహాచలం, జనవరి 18, మేజర్‌న్యూస్:** “కలియుగ వైకుంఠం”గా భాసిల్లుతున్న సింహాచల పుణ్యక్షేత్రం ఆదివారం సాయంత్రం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. పుష్య బహుళ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి “తెప్పోత్సవం” అంగరంగ వైభవంగా జరిగింది. పాలకడలిపై శేషతల్పంపై విహరించే ఆ వైకుంఠవాసుని తరహాలో, కొండ దిగువన ఉన్న పవిత్ర వరాహ పుష్కరిణిలో విద్యుత్ కాంతులతో ధగధగలాడే హంసవాహనంపై స్వామివారు అమ్మవార్లతో కలిసి విహరించి భక్తులకు కనువిందు చేశారు. ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ గారి ఆధ్వర్యంలో, ప్రధాన అర్చకులు గోడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు మరియు అర్చక బృందం వేదమంత్రాల నడుమ, నాదస్వర మంగళ వాయిద్యాల మధ్య ఈ ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 4:30 గంటలకు కొండపై నుండి మెట్ల మార్గం ద్వారా వైభవోపేతంగా ఊరేగింపుగా బయలుదేరిన స్వామివారు, 5:00 గంటలకు తొలి పావంచకు చేరుకున్నారు. అనంతరం 5:30 గంటల వరకు పుష్కరిణి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6:30 గంటలకు, లోకకల్యాణార్థం పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తూ, సుందరంగా అలంకరించిన “హంసవాహనం”పై స్వామివారిని, అమ్మవార్లను అర్చక స్వాములు ఆశీనులను గావించారు. దేవస్థానం ఈవో శ్రీమతి ఎన్. సుజాత గారి పర్యవేక్షణలో జరిగిన ఈ క్రతువులో స్వామివారు పుష్కరిణిలో మూడుసార్లు (ముమ్మార్లు) విహరించారు. రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులు, నీటిలో స్వామివారి ప్రతిబింబం, ఆకాశంలో మిరుమిట్లు గొలిపే బాణాసంచా వెలుగుల మధ్య జరిగిన ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించి భక్తులు తరించారు. సింహగిరి దిగువ ప్రాంతం “గోవింద నామస్మరణ”తో మార్మోగింది. ఈ కన్నుల పండుగకు ముఖ్య అతిథులుగా భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వీరితో పాటు కార్పొరేటర్ పిసిని వరాహనరసింహం, ఆర్.డి.ఓ సంగీత్ మధుర్ పాల్గొన్నారు. వేదమంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, “లోకకల్యాణం కోసం జరిగిన ఈ



పవిత్ర క్రతువులో పాల్గొనడం ఎంతో సంతోషదాయకం” అని పేర్కొన్నారు. తెప్పోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ “ఈషా డాన్స్ అకాడమీ” వారిచే ప్రదర్శించబడిన నృత్య రూపకాలు హైలైట్‌గా నిలిచాయి. కళాకారులు తమ అద్భుతమైన అభినయంతో స్వామివారి లీలలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శిస్తుంటే, వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఆ నృత్య ప్రదర్శనను వీక్షిస్తూ ఆధ్యాత్మిక ఆనందంలో మైమరచిపోయారు. తెప్పోత్సవం అనంతరం రాత్రి 7:15 గంటలకు కోనేరు మండపంలో పూజా కార్యక్రమాలు, అనంతరం ఉద్యాన మండపంలో ఆరాధన జరిగాయి. రాత్రి 8:15 గంటలకు సర్వజన మనోరంజని వాహనం పై స్వామివారు అధిష్టించి, సింహాచలం మాడవీధులలో గ్రామ తిరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు. పైడితల్లి అమ్మవారి ఆలయం మీదుగా సాగిన ఈ ఊరేగింపు అనంతరం స్వామివారు తొలి పావంచ మార్గం ద్వారా తిరిగి కొండపైకి చేరుకున్నారు. ఈవో ఎన్. సుజాత గారి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు, మంచినీటి సౌకర్యం, శానిటరీ ఏర్పాట్లను దేవస్థాన యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహించింది. గోపాలపట్నం సీఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ రామారావు, ట్రాఫిక్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను మరియు ఫైర్ ఇంజన్లను సిద్ధంగా ఉంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ, ఏఈఓలు, పర్యవేక్షక అధికారులు, పి.ఆర్.ఓ మరియు ఆలయ సిబ్బంది, వేలాదిగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు..

- **ఇద్దరు నిందితుల అరెస్టు**
- **చోరీ సొత్తు స్వాధీనం**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

షాపింగ్ చేసిన తర్వాత తమ స్వస్థలానికి వెళ్తున్న ముగ్గురు యువకులను అడ్డగించి, వారిని బెదిరించి, వారి దగ్గర నగదు కాజేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి చోరీ కాబడిన నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారంగాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 14న ఉదయం సుమారునాలుగు గంటల ప్రాంతంలో గాజువాకలోని లక్కీ షాపింగ్ మాల్ సమీపంలో కొంతమంది యువకులు ఆటోలో స్వస్థలానికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు వారిని అడ్డగించి డబ్బులు, సెల్ ఫోన్లు ఇవ్వమని బెదిరించి దాడి చేశారు. ఆ ముగ్గురు యువకుల నుంచి రూ.7,500 నగదును దోచుకొని అక్కడ నుంచి పరారయ్యారు. ఈ ఘటనలో బాధితులకు గాయాలు కాగా, వారు చికిత్స అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం గాజువాక పోలీసులు కేసు నమోదు చేశారు. విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకర్ బ్రత బాగ్చి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్స్) కె. లతామాధురి ఆదేశాల మేరకు,సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస రావు పర్యవేక్షణలో,గాజువాక క్రైం పోలీస్ స్టేషన్ ఎస్సై సి.హెచ్. హరి కృష్ణ వారి సిబ్బంది ఈ కేసుపై దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగాబుధవారం నాడు పక్కా సమాచారంతో పోర్ట్ రోడ్, వై జంక్షన్ సమీపంలోని తుప్పల వద్ద ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో దేశభక్తులు సాయి అలియాస్ సమోస ( 22), పెద్దింటి లక్ష్మి నారాయణ అలియాస్ కుమార్ (20) ఉన్నారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించగా, వారి వద్ద నుండి రూ.5,000 నగదు, దాడికి ఉపయోగించిన స్టీల్ చేతి కడియం,నేరం జరిగిన సమయంలో ధరించిన దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను



అనంతరం రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో మూడవ నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

### అప్రమత్తంగా ఉండాలి..

ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వేకువ జామున లేదా అర్ధరాత్రి సమయాల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంటున్నారు. డబ్బులు తీసుకున్న వెంటనే బహిరంగ ప్రదేశాలలో లెక్కించడం లేదా ప్రదర్శించడం నివారించాలన్నారు. అన్య వ్యక్తులు అకస్మాత్తుగా అడ్డగించినా లేదా బెదిరించినా వెంటనే కేకలు వేసి చుట్టుపక్కల వారి సహాయం కోరాలని తెలియజేస్తున్నారు. పరిచయం లేని వ్యక్తులకు సెల్ ఫోన్లు లేదా డబ్బులు చూపించకూడదన్నారు. రాత్రి వేళల్లో స్నేహితులతో కలిసి ప్రయాణించడం భద్రతకు మంచిదని పేర్కొంటున్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 కి సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. పోలీసుల సూచనలను పాటించడం ద్వారా నేరాలను నివారించవచ్చుని, ప్రజల భద్రతను కాపాడవచ్చుని వెల్లడిస్తున్నారు.




## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)

**- అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలుసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 18, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటలకు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు (మీ కోసం డాట్ ఏపీ డాట్ జిఓ వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు.

## ఆర్టీసీ డోర్ డెలివరీ పచ్చి అబద్ధం

**- కస్టమర్స్ ను తప్పు దోవ పట్టిస్తు అడ్డగోలు దోపిడి చేస్తున్న ఆర్టీసీ**




**నర్సీపట్నం, జనవరి 18, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ డోర్ డెలివరీ ప్రచార మాస ఉత్సవం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 84 ముఖ్య పట్టణాలలో 50 కేజిల వరకు 10 కిలోమీటర్ల విస్తీర్ణం వరకు డోర్ డెలివరీ సదుపాయం కల్పిస్తున్నట్లు బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రచారాలు అయితే నిర్వహిస్తున్నారు కానీ ఏ ఒక్కరికి డోర్ డెలివరీ చేయలేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. బూటకపు మాటలతో వ్యాపారం నిర్వహించుకోవడానికి ఆర్టీసీ ఎత్తుగడ అని పలువురు విమర్శిస్తున్నారు. గత నెల నుండి 20-12-2025. 19-01-2026 ఇప్పటివరకు మాసోత్సవం పేరుతో కార్యక్రమం నిర్వహించినప్పటికీ వట్టి బూటకం గానే మిగిలిపోయింది. కస్టమర్స్ కు డోర్ డెలివరీ చేయలేదు అడిగితే సరైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారు. డోర్ డెలివరీ ఎందుకు చేయలేదని అడిగితే సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు. పార్సల్ పాయింట్ లో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ఆర్టీసీకి ఆదాయం రాబట్టుకోవడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాసోత్సవం విమర్శలు పాలు అయింది. డోర్ డెలివరీ పేరుతో అధిక చార్జీలు కూడా వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా గుర్తించి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలుగు వారి ఆత్మగౌరవానికి, నర్సీపట్నం అభివృద్ధికి ప్రతీక ఎన్టీఆర్

**- రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహనీయుడు**

**- నర్సీపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి - నివాళు లర్పించిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



నర్సీపట్నం జనవరి 18 మేజర్ న్యూస్ : తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నర్సీపట్నంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. పీనారిపాలెం సెంటర్‌లో పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో, అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి చింతకాయల విజయ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక వ్యవస్థ అని అభివర్ణించారు. కిలో బియ్యం రూ. 2కే అందించడం, పేదలకు పక్కా ఇళ్లు నిర్మించడం, పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకురావడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు ఆయనకే సాధ్యమయ్యాయని అన్నారు. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సైతం.. చైతన్య రథం ద్వారా 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని స్థాపించిన ఎన్టీఆరే దేశంలోనే 'మొట్టమొదటి పొలిటికల్ స్ట్రాటజిస్ట్' అని కీర్తించారని గుర్తు చేశారు. నర్సీపట్నం ప్రాంతానికి ఎన్టీఆర్ చేసిన సేవలను విజయ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 1983కి ముందు ఇక్కడ డిగ్రీ చదువుకునే సౌకర్యం లేదని, అయ్యన్నపాత్రుడు అభ్యర్థన మేరకు వెంటనే డిగ్రీ కళాశాలను ఎన్టీఆర్ మంజూరు చేశారని తెలిపారు. అలాగే పెంకుటింట్లో ఉన్న 40 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చడంతో పాటు, పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసి ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నానికి గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు నాయుడు భుజాన వేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురవేసి, ఘన విజయం సాధించడమే ఎన్టీఆర్ కు మనం అర్పించే నిజమైన నివాళి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రమణమ్మ, టీడీపీ మండల నాయకులు, కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట, కోడిపందాలపై జిల్లాలో పోలీసుల దాడులు

**- 11 మంది అరెస్ట్, నగదు స్వాధీనం**



**అనకాపల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:** జిల్లావ్యాప్తంగా పోలీసులు అసాంఘిక కార్యకలాపాలపై తీసుకుంటున్న పటిష్ఠ చర్యల్లో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మెరుపుదాడులను కొనసాగిస్తున్నారు. అనకాపల్లి రూరల్ పరిధిలో పేకాట రాయుళ్ల అరెస్ట్ చేశారు. ?అనకాపల్లి రూరల్ ఎస్.ఐ. జి.రవికుమార్ తన సిబ్బందితో కలిసి గోపాలపురం గ్రామంలో జూదం (పేకాట) ఆడుతున్న స్థావరంపై మెరుపు దాడి నిర్వహించారు. 7 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, రూ.7,150/- నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే అదే గ్రామంలో తీర్థం సందర్భంగా ఏర్పాటు చేసిన గుండ్లాటపై కూడా దాడి చేసి ఇద్దరు వ్యక్తులను, రూ.1200 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ రవికుమార్, సిబ్బంది హెచ్సీలు సోంబాబు, బాలు, శ్రీను, హోమ్ గార్డు రాజ్ కుమార్ పాల్గొన్నారు. పరవాడ మండల పరిధిలో కోడిపందాల స్థావరంపై ఎస్.ఐ. మహాలక్ష్మి, సిబ్బందితో రావాడ గ్రామ శివారు ప్రాంతంలో జరుగుతున్న కోడిపందాలపై దాడి చేశారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, రూ.1,150/- నగదు, 2 పందెం కోళ్లు స్వాధీనం చేసుకున్నారు. రాంబిల్లి మండలంలో పందెం కోళ్లతో సహా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. రాంబిల్లి ఎస్.ఐ. నాగేంద్ర, వారి సిబ్బంది కే.జీ.పాలెం గ్రామంలో నిర్వహించిన కోడిపందాల స్థావరంపై దాడి చేశారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రూ.1,150/- నగదు, 2 పందెం కోళు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో జూదం, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా ఇలాంటి పనులు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## చదువుకున్న బడికి పూర్వ విద్యార్థుల సాయం

**- పలు అభివృద్ధి పనులకు 3 లక్షలు వ్యయం**

**- వేగవంతంగా చేపడుతున్న పనులు**



**దేవరాపల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:** ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము..చదువులమ్మ చెట్టు నీడలో అన్న ఓ సినీ కవి చెప్పిన విధంగా 94 - 99 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు చదువుకున్న విద్యాలయానికి ఎంతో కొంత రుణం తీర్చుకోవాలన్న ఆలోచనతో ముందుకు వచ్చారు. ఒకటి కాదు, రెండు కాదు, మూడు లక్షల వ్యయంతో పాఠశాల అభివృద్ధికి సిద్ధపడ్డారు. చదువుకున్న బడికి ఏదో చేయాలన్న ఆలోచన రాగానే చేయి చేయి కలిపి వెంటనే ఆచరణలోకి దిగారు. పాఠశాలకు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా పనులు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పాఠశాలలో సాంస్కృతిక కళావేదిక నిర్మాణం, పక్క పక్కన తరగతి గదుల మధ్యన ఉన్న ఖాళీ స్థలంలో అపరిశు భ్రతను తొలగించి ఆ స్థలంలో 135 అడుగుల సిమెంట్ ఫ్లాట్ పాం (అసెంబ్లీ గ్రౌండ్)ను నిర్మించాలని ప్రణాళిక వేశారు. విద్యార్థులకు సంక్రాంతి సెలవులు రావడంతో వెను వెంటనే పనులు ప్రారంభించారు. ప్రస్తుతం దాదాపు పనులు పూర్తికానున్నాయి. పనులు పూర్తయిన వెంటనే జనవరి 26న జిల్లా కోఆర్డినేటర్ చేతుల మీదుగా ఆవిష్కరణకు సిద్ధమవుతున్నారు. అదే రోజు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు 1994 -99 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తెలిపారు. ఇక్కడ జరుగుతున్న పనులను పూర్వ విద్యార్థి, మాజీ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీను పర్యవేక్షిస్తున్నారు. పూర్వ విద్యార్థులు తమ సహకారంతో పాఠశాలకు శాశ్వత పనులు చేపట్టేందుకు పాఠశాల ప్రిన్సిపాల్ విక్టర్ పాల్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.




# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## - ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**చీపురుపల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని రాష్ట్ర టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం చీపురుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిమిడి కళావెంకటరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ఆదర్శనీయమని కొనియాడారు. పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్, పేదల ఆకలి తీర్చిన రూ.2 కిలో బియ్యం పథకం నుంచి, మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం వరకు ఆయన చేసిన సంస్కరణలు చిరస్మరణీయమన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా సేవలో నిమగ్నం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ఎన్టీఆర్ ఆశయమని, అదే బాటలో నేడు తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని కొనియాడారు. నూతన వస్త్రాలు పంపిణీ నియోజకవర్గంలోని పేదలకు, వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు,



నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్, పైల బలరాం, రామచంద్రుడు, రాంబాబు, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యతపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్యం అందాలని, రోగుల పట్ల వైద్య సిబ్బంది మానవత్వంతో వ్యవహరించాలని కోరారు. రోగులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# కల్వర్టును ఢీకొని యువకుడు మృతి

## - అతివేగమే కారణమా..?

**చీపురుపల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:** పట్టణంలోని లావేరు రోడ్డు సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెడ్డిపేటకు చెందిన రెడ్డి వంశీ (25) అక్కడికక్కడే మృతిచెందాడు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు పేర్కొన్నారు. స్థానికులు కథనం ప్రకారం రెడ్డిపేట గ్రామానికి చెందిన వంశీ తన ఎలెక్ట్రిక్ స్కూటీపై లావేరు రోడ్డు వైపు అతివేగంగా వెళ్తుండగా వాహనం నియంత్రణ కోల్పోయిందని, అతివేగంతో వెళ్తున్న స్కూటీ రోడ్డు పక్కన ఉన్న కాలువ కల్వర్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వంశీ తలకు తీవ్ర గాయమవ్వడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు పట్టణంలో కార్ గ్యారేజ్ నడుపుతూ జీవనం సాగిస్తున్నట్లు సమాచారం. ప్రమాద స్థలానికి స్థానికులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# మహోన్నత వ్యక్తి నందమూరి..

## - ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

**భోగాపురం, జనవరి 18, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గొప్ప మహనీయుడని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. ఆదివారం భోగాపురం మండలం పోలిపల్లిలో మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పుష్పమాలలు వేశారు. ఎలాంటి కల్మషం లేని రాజకీయం, నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వం నందమూరికే సాధ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సైతం విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఆయన చేసిన త్యాగఫలమే నేడు అనుభవిస్తున్నామని కొనియాడారు. నేడు ఆయన వారసత్వాన్ని చాటింపు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి నీలాపు అప్పలరామిరెడ్డి,తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు,టిడిపి నాయకులు కోరాడ తాతారావు, కోలా రామసూరి,గరి వెంకటరమణ తదితర నాయకులు పాల్గొన్నారు.



# యువతలో క్రీడా స్ఫూర్తి పెరగాలి



**పూసపాటిరేగ, జనవరి 18, మేజర్‌న్యూస్:** యువత క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా శారీరక దారుణ్యంతో పాటు మానసిక వికాసం పెంపొందించవచ్చునని సర్పంచు కొయ్య సత్యవతి అన్నారు. మండలంలోని చౌడువాడ పంచాయతీ సర్పంచు స్వగ్రామమైన రోలు చొప్పుడిలో యువతకు క్రికెట్ కిట్లను సర్పంచ్ సత్యవతి చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ సమాజంలో యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా సన్మార్గంలో నడిచే విధంగా క్రీడలు ఎంతో దోహత పడతాయి అన్నారు. నిత్యం యువత ఇష్టమైన క్రీడలను ఆడడం వలన శారీరక ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందన్నారు. క్రీడల వల్ల మానసికంగా కూడా ఎంతో వికాసం పొందుతారు అన్నారు. నిత్యం క్రీడా సాధన చేయడ మే కాకుండా అదే బాటలో తన కింద స్థాయి వారు కూడా క్రీడలు పట్ల మక్కువ చూపే విధంగా చొరవ చూపాలని ఈ సందర్భంగా నాయకులు ఎల్లన్న రెడ్డి, రామస్వామి, బంగారప్పుడు పేర్కొన్నారు. అంతకుముందు గ్రామానికి చెందిన యువతకు క్రికెట్ కిట్లను పంపిణీ చేసి యువతను నాయకులు ప్రోత్సహించారు.

# సురక్షితంగా గమ్య స్థానాలకు చేసుకోండి

## : ప్లే కార్డులతో ప్రయాణీకుల కు అవగాహన



**బొబ్బిలి, జనవరి 18, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ కు స్వగ్రామం వచ్చిన వారంతా తమ గమ్య స్థానాలకు తిరుగు ప్రయాణం చేస్తున్న వారు సురక్షితంగా చేరుకోవాలని కోరుతూ ఆదివారం బొబ్బిలి ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ తన సిబ్బందితో కలిసి ప్లే కార్డులతో అవగాహన కలిగించడం జరిగింది. ఈ మేరకు సేఫ్ జర్నీ, హ్యాపీ జర్నీ అంటూ ప్లే కార్డులు ప్రదర్శించారు. అలాగే పరిమితి వేగం తో వాహనాలు నడిపితే మంచిదని సూచించారు. కారులో ప్రయాణిస్తున్న వారు సీటు బెల్టు ధరించాలని తెలిపారు. మైనర్లు కు తమ తల్లి తండ్రులు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. వాహనాలు నడిపిన వారు మద్యం సేవించడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు.

# నేటి నుండి బాడంగి మండలంలో పశు వైద్య శిబిరాలు ప్రారంభం

**బాడంగి, జనవరి 18, మేజర్‌న్యూస్:** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ(నేటి) నుండి 31వ తేదీ వరకు బాడంగి మండలంలో పశు వైద్య శిబిరాలను షెడ్యూల్ ప్రకారం రెండు టీమ్‌లుగా నిర్వహించనున్నట్లు బాలంగి వాడాడ పశు వైద్యాధికారులు. డాక్టర్ ఎం.సతీష్ కుమార్ నాయుడు, డాక్టర్ ఎం. సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు సోమవారం భీమవరం మరియు ముగడ గ్రామాలలో పశువులకు నట్టల నివారణ మందులు, టీకాలు వేయడంతో పాటు ఉచిత పశు చికిత్స శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# పండగలోనూ తీవ్ర నిరుత్సాహం

**విశాఖపట్నం, జనవరి 18, మేజర్‌న్యూస్:**కూటమి పాలనలో రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజల్లోనూ సంక్రాంతి సందడి లేకుండా పోయిందని.. పండగ పూట కూడా రాష్ట్ర ప్రజలకు నిరుత్సాహమే మిగిలిందని శాసనమండలి విపక్షనేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... పండగ ముందే మద్యం ధరలు పెంచిన చంద్రబాబు, భూములు విలువను పెంచుతూ రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచడాన్ని తప్పుబట్టారు. మరోవైపు చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని... మునుపెన్నడూ లేని విధంగా వందలాది కుటుంబాల గ్రామబహిష్కరణే దీనికి నిదర్శమని తేల్చి చెప్పారు. వైయస్సార్‌సీపీ కార్యకర్త సాల్మన్ ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనన్న ఆయన దీనిపై ఏం సమాధానం చెబుతారని ప్రభుత్వాన్ని నిలదీశారు. కూటమి పాలనలో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో పడిందని, గ్రామాల్లో రైతులకు నేటికీ యూరియా అందుబాటులో లేకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. విద్యార్థులకూ బాబు పాలనలో న్యాయం జరగడం లేదని.. 18 నెలలుగా ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకుండా.. 8 త్రైమాసికాలుగా రూ.5,600 కోట్ల బకాయిలు పెట్టడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. వైయస్సార్‌సీపీ హయాంలో చేసుకున్న ఒప్పందాలకే కూటమి ప్రభుత్వం శంకుస్థాపన చేస్తుందని తేల్చి చెప్పిన బొత్స సత్యనారాయణ గ్రీన్ కో ప్రాజెక్టు అందులో భాగమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...

### ఏ వర్గానికీ జరగని న్యాయం - కనిపించని పండగ సంబరం..

కూటమి పాలనలో రైతులు, రైతుకూలీలు, పేదవాళ్లు, ఉద్యోగులు, విద్యార్థులు సహా ఏ వర్గమూ సంతోషంగా లేదు. పండగపూడ ఉండాల్సిన ఆనందం వారి కళ్లల్లోనూ, కార్యక్రమాల్లోనూ కనిపించకపోవడం దురదృష్టం. ప్రభుత్వ పెద్దలు వాళ్ల ఇళ్లు సుఖంగా ఉంటే చాలు ఎవరెలా పోయినా ఫర్వాలేదు అన్నట్టు వ్యవహరించారు. మద్యం గురించి గొప్పగా చెప్పిన చంద్రబాబు నాయుడు పండగ ముందే బాటిల్ పై రూ.10 పెంచారు. పోనీలే వ్యసనపరుల మీద భారం వేశాడు కదా అనుకునేలోపే.. రాష్ట్ర ఆదాయం కోసం భూముల విలువ కూడా పెంచేశారు. రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే షాక్ కొట్టేలా భూముల విలువ పెంచారు. రైతులు పండిన పంటను అమ్ముకుందామనుకుంటే కొనే నాధుడే లేకుండా పోయాడు. గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పెడుతున్నారు. దాని గురించి ఆలోచించే సమయం కూడా ప్రభుత్వంలో ఎవరికీ లేకుండా పోయింది. నేటికీ రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగానే ఉంది.. నేటికీ రూ.270 ఖరీదు చేసే యూరియా బస్తా మార్కెట్ లో రూ.600 పలుకుతోంది. నేను చెప్పింది వాస్తవం కాదని.. నా మాటలను ఎవరైనా ప్రభుత్వం తరపున నుంచి ఖండిస్తారేమోనని చూస్తే.. ఎవ్వరూ నోరు మెదపడం లేదు. కారణం ఇవన్నీ వాస్తవాలు. విద్యార్థుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించక నేటికి 8 త్రైమాసికాలు గడిచిపోయాయి. ఒక క్వార్టర్ కి రూ.700 కోట్లు చొప్పున రూ.5600 కోట్లు బకాయిలు పెండింగ్ లో పెట్టిన ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది. విద్యార్థుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారవుతోంది. దాదాపు రెండు నెలలుగా ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు కూడా వారి సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేదు. ఆరోగ్యశ్రీ పూర్తిగా అటకెక్కిపోయింది. ఇంత దారుణంగా ఉన్న తమ అనుకూల ప్రచారసాధనాల్లో ఆహా ఓహో అని ప్రచారం చేసుకుంటున్నారు.

### రెండేళ్ల గ్రామ బహిష్కరణా? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా?

చంద్రబాబు, అసలు రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా? గడిచిన ఐదేళ్లలో ఏ గ్రామంలోనైనా రెండేళ్లు పాటు 100 నుంచి 200 కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు ఎప్పుడైనా ఉన్నాయా? ఊరులోకి వస్తే వాళ్ళను హత్య చేస్తారా? అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? చనిపోయన వ్యక్తి అంతిమ సంస్కారానికి కూడా హాజరు కానివ్వకుండా మృతులు బంధువులను అడ్డగిస్తారా? అందుకు ఆధార్ కార్డు చూపించాలా? అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుత పాలన ఉందా? పెద్ద పెద్ద మాటలు చెప్పే పవన్ కళ్యాణ్ గారికి ఇవేమీ కనిపించడం లేదా? ఎన్నికలకు ఏడాది ముందు మీరు ఎప్పుడెప్పుడు, ఏమేం మాట్లాడారో మీరోసారి రీకాల్ చేసుకుని అప్పుడు మాట్లాడండి. వాస్తవ పరిస్థితులు మీకే అర్థం అవుతాయి. పల్నాడు జిల్లాలో వైయస్సార్‌సీపీ కార్యకర్త సాల్మన్ హత్య అత్యంత దారుణం. రెండేళ్ల తర్వాత గ్రామంలోకి వచ్చిన వ్యక్తిని రాళ్లతో కొట్టి చంపుతారా? ఇదేమి అన్యాయం? అసలు రాష్ట్రంలో వ్యవస్థలున్నాయా? సాల్మన్ హత్య ఘటనపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? ఒకవైపు దేశ ప్రధాని నరేంద్రమోదీగారు ప్రజాస్వామ్యానికి భారతదేశం తల్లి లాంటిదని చెబుతున్నారు. రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే.. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? అనిపిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ కూటమి పాలన ఏపీలో ఎలా ఉందో ఒక్కసారి చూడాలి. రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ బహిష్కరణలపై కూడా స్పందించాలి. వైయస్సార్‌సీపీ కార్యకర్త సాల్మన్ హత్య అత్యంత దారుణం, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పల్నాడులో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా వైఫల్యం చెందింది. చంద్రబాబు గుర్తుపెట్టుకొండి. ప్రతి రాత్రి తర్వాత కచ్చితంగా పగలు వస్తుంది. ఈ తరహా పాలనతో రాబోయే తరాలకు ఏం సందేశం ఇవ్వదల్చుకున్నారు. ఇదేమి పరిపాలన? ఏ రకమైన పరిపాలనిస్తామని ప్రజలతో ఓట్లు వేయించుకున్నారు. రెండేళ్లలో మీరిచ్చిన హామీలను ఏమేరకు అమలు చేశారు? విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, సామాన్యులు ఇలా ఏ వర్గానికీ, ఎక్కడా మేలు చెయ్యడం లేదు. రైతులకు గిట్టుబాటు ధరలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. పేదలకు ఆరోగ్యశ్రీ లేదు. ఏ వర్గానికీ కూటమి పాలనలో మేలు జరగడం లేదు. సంక్రాంతి మూడు రోజులు ఎక్కడ చూసినా కోడిపందాలు కోసమే. కేవలం పందేలను మాత్రమే చూపించారు తప్ప.. మరో వార్త లేదు. ఇది ఏ రకమైన సంస్కృతి? గతంలో ఎప్పుడూ ఇంత దారుణంగా చూడలేదు. మిగతా సాంస్కృతిక కార్యక్రమాలు ఎందుకు చూపించలేదు? రాష్ట్రంలో పరిస్థితులు రోజురోజుకీ దిగజారిపోయి, విలువలు నశిస్తున్నాయని ఆక్షేపించారు. ప్రజల కనీస అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం విఫలమవుతోందని బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ఇది బాధ్యత లేని ప్రభుత్వమని ఇలాంటి ప్రభుత్వం ఉన్నా, ఊడినా ఒక్కటేనని బొత్స సత్యనారాయణ తేల్చి చెప్పారు.ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ , జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య, రాష్ట్ర కార్యదర్శులు చింతపల్లి సన్యాసి పాత్రుడు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార కమిషనర్‌గా పి.ఎస్. నాయుడు నియామకం



**విశాఖపట్నం, జనవరి 18, మేజర్‌న్యూస్:** అమరావతి, జనవరి 18: సమాచార హక్కు చట్టం -2005 కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్‌గా విశాఖపట్నం జిల్లా ప్రముఖ న్యాయవాది పరవాడ సింహాచలం నాయుడు (పి.ఎస్. నాయుడు)ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ఉత్తర్వుల ప్రకారం, బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి మూడేళ్ల పాటు లేదా 65 ఏళ్ల వయస్సు పూర్తి అయ్యే వరకు (ఏది ముందుగా జరిగితే అది) ఆయన పదవిలో కొనసాగనున్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్‌కు వర్తించే వేతనాలు, అలవెన్సులు, సేవా నిబంధనలు సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం అమలులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నియామకానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారు త్వరలో ప్రమాణస్వీకారం చేయించనున్నారు.సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన పి.ఎస్. నాయుడు, కష్టపడి చదువుకుని న్యాయరంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి, పట్టుదల, క్రమశిక్షణ, సేవాభావంతో అంచలంచెలుగా ఎదుగుతూ ఈ ఉన్నత స్థాయికి చేరుకోవడం విశేషమని న్యాయవర్గాలు కొనియాడుతున్నాయి.గతంలో ఆయన ఆంధ్రప్రదేశ్ టూరిజం బోర్డు డైరెక్టర్‌గా, విశాఖపట్నం ప్రధాన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారు. న్యాయపరమైన నైపుణ్యం, ప్రజల సమస్యల పట్ల స్పందించే మనస్తత్వం, నిష్పక్షపాత దృక్పథం ఆయనను ఈ స్థాయికి చేర్చిన ప్రధాన కారణాలుగా నిలిచాయి.పి.ఎస్. నాయుడు కుమారుడు హైకోర్టు అడ్వకేట్‌గా న్యాయరంగంలో సేవలందిస్తుండగా, కుమార్తె వైద్యురాలిగా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. ఆయన సతీమణి వ్యవసాయ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారు. ఈ విధంగా ఆయన కుటుంబమంతా సమాజ సేవకే అంకితమై ఉండడం విశేషం.ఈ అత్యున్నత బాధ్యతను స్వీకరించిన పి.ఎస్. నాయుడు, సమాచార హక్కు చట్టం అమలులో మరింత పారదర్శకత, న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తారనే నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో, ఆయన తన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాజీనామా చేసినట్లు అధికారికంగా వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉమ్మడి విశాఖపట్నం ప్రజా ప్రతినిధులు, విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.కే. శ్రీనివాస్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎస్. కృష్ణమోహన్, పి. నర్సింగరావు, కేజేఆర్ మురళి, బైపా అరుణ్ కుమార్, ఏజీపీ కన్నూరు అప్పలనాయుడు, పైన సన్న బాబు తదితరులు పి.ఎస్. నాయుడుకి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన సేవలు రాష్ట్ర ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి కార్యక్రమం



**ఆనందపురం, జనవరి 18, మేజర్‌న్యూస్:** నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి పురస్కరించుకుని భీమిలి నియోజకవర్గం యంయల్ఏ గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో తర్లువాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు ఆద్వర్యంలో ఎన్టిఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా తర్లు వాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించగా నాయకులు కార్యకర్తలు యన్టిఆర్ అమర్ రహే జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమం ను ఉద్దేశించి సర్పంచ్ బి ఆర్ బి నాయుడు మాట్లాడుతూ ఆయన ఆలోచనలో పుట్టింది తెలుగు దేశం పార్టీ.పార్టీ పెట్టిన తొలి ఎలక్షన్ లోనే పార్టీ ని గెలిపించి అధి కారం చేపట్టిన నాయకుడు గా అందరి మన్ననలు పొందారు.తన పాల నలో 2 రూ కే రేషన్ బియ్యం అందించి పేదల కడుపు నింపిన ప్రజా నాయ కుడు యన్టిఆర్.అలాంటి గొప్ప నాయకుడు స్థాపించిన పార్టీ లో నేను ఒక నాయకుడు ని కావడం చాలా సంతోషంగా ఉంది అని, నా దృష్టిలో తెలుగు దేశం అనేది ఒక పార్టీ మాత్రమే కాదని ఒక కుటుంబమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆనందపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పోలమాంబ ఆలయంలో హోమం

### - భైరవ బొట్ల రమేష్ శర్మ



**ఆరిలోవ, జనవరి 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, తొమ్మిదవ వార్డు సంజయ్ గాంధీ కాలనీ గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం లో ఆదివారం అమావాస్య సందర్భంగా ఆలయ ప్రధానార్చ కులు భైరవ బొట్ల రమేష్ శర్మ పర్యవేక్షణలో వేదమంత్రాలు మధ్య లక్ష్మీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ హోమం లో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ శర్మ మాట్లాడుతూ అమ్మవారి ఆలయం అభివృద్ధి దిసగా ముందుకెళ్లాలనే తలంపుతూ ప్రతి నెల అమావాస్య రోజున హోమం మరియు పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని భక్తులందరూ గమనించి ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## పేద మహిళలకు చీరలు పంపిణీ

### రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి



**ఆరిలోవ, జనవరి 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,12వ వార్డులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా తోట గరువు కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుమారు150 మంది మహిళలుకుచీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి రామరావు తెలుగుదేశం పార్టీ స్థాపించి పేద బడుగు బలహీన వర్గాలు వారికి ఎన్నో సంక్షేమ పథకాలు, 2రూపాయిలుకేజీ బియ్యం వృద్ధులు, వికలాంగులకు, పెన్సన్లు పెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసి రావు,వార్డు అధ్యక్షులు, ఒమ్మి అప్పలరాజు, వార్డు ఇంచార్జి, గాడి సత్యం, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు,వార్డు సెక్రటరీ పోతినా భరత్, రామకృష్ణ, గోపి, ఇల్లా లక్ష్మి, వరలక్ష్మి, రామకృష్ణ,, రవి, బాల, రాజు, కనకరాజు, ఈశ్వరరావు, ప్రసాద్, జగదీశ్, రమణ కృష్ణ వేణి పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక ధావోస్ సదస్సుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**- స్విట్జర్లాండ్ లోని మోరీచ్ లో 19 - 23 వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు - ఇదివరకే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ నుండి యంగ్ గ్లోబల్ లీడర్ గా అవార్డు పొందిన రామ్మోహన్ నాయుడు - కీలక సదస్సులో కీలకంగా వ్యవహరించే బాధ్యతను రామ్మోహన్ నాయుడుకు అప్పజెప్పిన ప్రధాని మోదీ - బాబు, లోకేష్ లతో కలిసి తెలుగువారితో మరో ముఖ్య సమావేశంలో రామ్మోహన్ నాయుడు**



**శ్రీకాకుళం, జనవరి 18, మేజర్‌న్యూస్:** స్విట్జర్లాండ్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సుకు మరోసారి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. మన దేశం తరపున కేవలం ముగ్గురు కేంద్ర మంత్రులు మాత్రమే ఈ ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొనే అవకాశం ఉండగా.. ఇదివరకే ఈ సదస్సుకు హాజరైన రామ్మోహన్ నాయుడుకు మరోసారి అవకాశం కల్పించారు ప్రధాని మోదీ.. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు స్విట్జర్లాండ్ లోని మోరీచ్ లో జరుగుతున్న సదస్సుకు ఆయన హాజరయ్యారు. జనవరి 19 నుండి 23 వరకు ఈ సదస్సు జరగనుండగా.. మొత్తంగా 130 దేశాల నుండి 3000 మందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ సదస్సుకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా, దేశీయ విమానయాన వ్యవస్థను మరింత వృద్ధిలోకి తీసుకువచ్చే విధంగా కీలక వ్యక్తులను కలవడం, సదస్సులో భారత దేశ వృద్ధిని, భవిష్యత్ ఆలోచనలను తెలియపరచడంలో ప్రస్తుతం రామ్మోహన్ నాయుడు కీలకంగా వ్యవహరించనున్నారు. పట్టాభిషేకం జరిగిన చోటే.. తన ప్రావీణ్యం మరోసారి చూపనున్న రామ్మోహన్ నాయుడు. ప్రస్తుతం వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ కీలక సదస్సు ధావోస్ లో జరుగుతోంది. కాగా.. ఇదివరకే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ నుండి యంగ్ గ్లోబల్ లీడర్ గా రామ్మోహన్ నాయుడు అవార్డు సైతం తీసుకుని ఉన్నారు. రామ్మోహన్ నాయుడు ప్రతిభను ఇదివరకే ఈ ప్రతిష్టాత్మక సంస్థ గుర్తించడం.. అలాంటి వేదికపై భారతదేశం తరపున పాల్గొనే అవకాశం మరోసారి రామ్మోహన్ నాయుడుకు రావడం పట్ల కూటమి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యంగ్ గ్లోబల్ లీడర్ గా పట్టాభిషేకం జరిగిన చోటనే.. మరోసారి తన ప్రావీణ్యం చూపే అవకాశం రామ్మోహన్ నాయుడుకు వచ్చిందని.. ప్రధాని మోదీ అప్పజెప్పిన బాధ్యతను రామ్మోహన్ నాయుడు ఫలవంతంగా పూర్తి చేస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. బాబు, లోకేష్ తో పాటు కీలక సమావేశం ఈ ధావోస్ పర్యటన నేపథ్యంలోనే మరో కీలక సమావేశంలో సైతం రామ్మోహన్ నాయుడు పాల్గొనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తో కలిసి ధావోస్ లోని తెలుగు కమ్యూనిటీ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. విమానయాన రంగంలో, రాష్ట్రంలో పెట్టుబడుల విషయంలో కీలక సంస్కరణలు సాధించే దిశగా రామ్మోహన్ నాయుడు కీలక ప్రసంగం చేయడంతో పాటు ముఖ్యమైన వ్యక్తులతో భేటీ కానున్నారు. అపూర్వ స్వాగతం.. అడుగడుగునా ఆత్మీయం. ఆదివారం నాడు స్విట్జర్లాండ్ లోని జురిచ్ ప్రాంతానికి సహచర కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తో కలిసి రామ్మోహన్ నాయుడు చేరుకున్నారు. వారికి స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మృదుల్ కుమార్ ఘన స్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక రాజధాని అయిన ధావోస్ లో ఈ సదస్సు జనవరి 19 నుంచి జనవరి 23 వరకు ఐదు రోజుల పాటు సాగనుంది. ఈ ఏడాది 'ఏ స్పిరిట్ ఆఫ్ డైలాగ్' థీమ్‌తో వరల్డ్ ఎకనామిక్ ఫోరం జరగనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పోటీ ప్రపంచంలో సహకారం, ఆవిష్కరణల ఆధారిత వృద్ధి, సమ్మిళిత అభివృద్ధి పై చర్చలు జరగనున్నాయి.

# పేదల సంక్షేమానికి జీవం ఎన్టీఆర్...

**- ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి..**



**నరసన్నపేట, జనవరి 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ఎన్టీ రామారావు ప్రతీక అని, సంక్షేమాన్ని అభివృద్ధిని ప్రజలకు అందించిన మహానుభావుడని, 1982లో పార్టీ స్థాపించినటువంటి ప్రజా సంక్షేమము రక్షణ బాధ్యతగా తెలుగుదేశం పార్టీ పని చేస్తూ ఎంతో మంది నాయకులను రాష్ట్రానికి దేశానికి అందించిందని, ప్రజల హక్కుల రక్షణకు పనిచేసిన పార్టీగా తీర్చిన మహనీయుడు నందమూరి తారక రామారావు యుగపురుషుడని కొనియాడారు. తన సినీ, రాజకీయ జీవితలలో ప్రజల్లో చెరగని ముద్ర వేశారని, ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ఆరాధ్య దైవముగా ఎన్టీఆర్ నిలిచారని ఆయన అన్నారు. పేదలకు తినేందుకు తిండి, ఉండేందుకు గృహము, అభివృద్ధికి చదువు అందించేందుకు పథకాలు రూపకల్పన చేసి తన పాలనతో సంక్షేమాన్ని ప్రజలందరికీ అందించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్టీఆర్ ఆశయ సాధన తో నేటికీ కృషి చేస్తూ ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళుతున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టి రామారావుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త బగ్గు అర్చన, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండు బైక్ లు ఢీ... ఒకరు మృతి...



**సంతబొమ్మాళి, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడా - టెక్కలి రోడ్డు లో శనివారం రోడ్డు ప్రమాదంలో గార మండలం సిలగాం గ్రామానికి చెందిన నీలపు.రాజశేఖర్ (32) మృతి చెందారు. రాజశేఖర్ నౌపడ నుండి తన అత్తవారి ఇల్లు టెక్కలి మండలం పెద్ద రోకళ్ళపల్లి కు బుల్లెట్ పై వెళ్తుండగా , వజ్రపుకొత్తూరు మండలంలో కొత్తపేట గ్రామానికి చెందిన ఉత్తరాల సంతోష్ టెక్కలి నుండి మండలంలో యామాలపేట అత్తవారింటికి కు స్కూటీపై వస్తున్నాడు. ఎదురురెదురుగా వస్తున్న రెండు బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో రాజశేఖర్ మృతి చెందగా, తల పై గాయమై తీవ్రంగా గాయపడిన సంతోష్ శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. మృతుడు రాజశేఖర్ కు భార్య, రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. మృతదేహానికి టెక్కలి జిల్లా ఆసుపత్రి లో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ ప్రమాదంపై నౌపడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# రథసప్తమి ఏర్పాట్లు పరిశీలించిన దేవాదాయ శాఖ కమిషనర్

**- గర్భగుడి ఎదుట నాలుగు వరుసలు - ఉత్సవాల నిర్వహణలో లోటుపాట్లు ఉండకూడదు - దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్**



**శ్రీకాకుళం, జనవరి 18, మేజర్‌న్యూస్:** అరసవల్లి రథసప్తమి ఉత్సవాల్లో స్వామివారి దర్శనం కోసం సామాన్య భక్తులకు అగ్రతాంబూలం ఇస్తున్నామని గర్భగుడి ఎదుట నాలుగు వరుసల్లో దర్శనం కల్పించడం ద్వారా భక్తులు క్యూ లైన్లలో వేచి ఉండే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తామని దేవాదాయ శాఖ కమిషనర్, రామచంద్ర మోహన్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన రథసప్తమి ఉత్సవాల నిర్వహణపై డి.ఎస్.పి వివేకానందతో కలిసి ఏర్పాట్లు స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో కమిషనర్ కు స్వాగతం పలికారు. తదుపరి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, వేడుకల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదని, ప్రతి సెక్టార్‌లో కీలక శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దర్శన ఏర్పాట్లపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ.. ప్రముఖుల (వీఐపీ) రాక వల్ల సామాన్య భక్తుల క్యూ లైన్లకు ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రత్యేక మార్గాలను ఏర్పాట్లు చేయాలని ఇది ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. దాతల పాసులు ఉన్నవారికి నేరుగా ప్రవేశం ఉంటుందన్నారు. భక్తులకు ఆహారం పంపిణీ చేసే దాతల కోసం (ఫుడ్ డోనర్స్) ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు పారిశుధ్యం, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల విషయంలో రాజీ పడకూడదని దేవాదాయ శాఖ తరపున 70 ట్యాంకులు మరియు 30 వేల వాటర్ బాటిల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు 300 రూపాయలు 100 రూపాయల టికెట్లను రేపటి నుండి ఆన్లైన్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. క్షీరాభిషేకం టికెట్స్ ఆన్లైన్ ద్వారా 24వ తేదీ నుండి బుక్ చేసుకోవాలి భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ విధానం ద్వారా భక్తులకు సమయం కలిసి వస్తుందని అన్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా టిక్కెట్ పైనే దర్శన సమయాన్ని కూడా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. రథసప్తమి ఏర్పాట్లలో భాగంగా దేవాదాయ శాఖ నుండి 100 మంది సిబ్బంది మరియు 500 మంది వాలంటీర్లు పాల్గొంటారని తెలిపారు. క్యూ లైన్ల వద్ద భక్తులకు ఎండ తగలకుండా షేడ్ నెట్లు, చల్లని మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పర్యవేక్షణలో డీఎస్పీ వివేకానంద, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివరామప్రసాద్ (హరి), ప్రత్యేక అధికారి శోభారాణి, సింహాచలం దేవస్థానం సూపరింటెండెంట్ కంచమూర్తి , దేవస్థానం ఈ.వో. ప్రసాద్ రావు, అరసవల్లి ఆలయ సిబ్బంది, వివిధ స్థాయి అధికారులు పాల్గొన్నారు.




# పాలకొండ లో ఎన్ టి ఆర్ కు ఘన నివాళ్లు



పాలకొండ, జనవరి 18, మేజర్‌న్యూస్: తెలుగుదేశ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దివంగత నందమూరి తారక రామారావు వారి వర్ధంతి పురస్కరించుకుని పాలకొండ పట్టణం కోటదుర్గమ్మ ఆలయం దగ్గర ఉన్న ఎన్టిఆర్ విగ్రహానికి పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణపూలమాల వేసి ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు తేజోవతి, టిడిపి నియోజకవర్గం బాధ్యులు పడాల భూదేవి, పల్ల కొండలరావు, గంట సంతోష్, వారాడా సుమంత్ నాయుడు, పాలకొండ నియోజకవర్గ వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించిన టిడిపి శ్రేణులు.



పార్వతీపురం, జనవరి 18, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయనకు ఘన నివాళు లర్పించారు. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాలతో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు ఆదివారం ఉదయం పార్వతీపురం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అశ్రు నివాళులు ఘటించారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పార్టీని గద్దె దించి ప్రజా ప్రభుత్వం ఏర్పరిచిన ఎన్టీఆర్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు ఆయన నెలకొల్పిన సంక్షేమ పథకాలు కిలో రెండు రూపాయలు బియ్యం పథకం, జనతా వస్త్రాలు, పేదలకు ఇల్లు వంటివి విపరీతమైన ప్రజాదరణ పొందాయని తెలిపారు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

– గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు

– విద్యార్థుల పుస్తక పఠనం అలవర్చుకోవాలి



గరుగుబిల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా చదవడం మాకిష్టం కార్య క్రమంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. అనంత రం శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్త కాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయములో జిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిం దన్నారు. ప్రస్తుతంనిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొ న్నారని గ్రంథాలయశీ నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల రుణం తీర్చుకోవాలి

- పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో జిల్లా కలెక్టర్ పిలుపు
- జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి



పాలకొండ, జనవరి 18, మేజర్‌న్యూస్: మనం ఈ స్థాయికి చేరుకునేందుకు కారణమైన పాఠశాలకు శక్తి మేరకు రుణం తీర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి పూర్వ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బత్తిలి జెడ్ పి హెచ్ స్కూల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం మరియు క్రీడలపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.?పాఠశాలకు లక్షలు పెట్టి భవనాలు కట్టాల్సిన అవసరం లేదని, ప్రతి విద్యార్థికి ఒక దువ్వెన, రుమాలు లేదా ఒక రీడింగ్ చైర్ ఇచ్చినా అది గొప్ప విషయమే అని ఆయన పేర్కొన్నారు. అర ఎకరం భూమిని విరాళంగా ఇచ్చిన ఉపాధ్యాయుడిని, కాలేజీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాధ్యత తీసుకుంటామన్న అసోసియేషన్‌ను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. జిల్లాలో అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమంపై ఉన్న అపోహలను కలెక్టర్ తొలగించారు. "ముస్తాబు అంటే ముఖానికి పౌడర్ కొట్టడం కాదని, చేతి గోర్లలో మురికి లేకుండా చూసుకోవడమని అన్నారు. 80 శాతం రోగాలు మురికి చేతులతో భోజనం చేయడం వల్లే వస్తున్నాయని, గోర్లు శుభ్రంగా ఉంటేనే క్లాసులోకి, భోజనానికి అనుమతించేలా పిల్లలనే భాగస్వాములను చేస్తున్నామని వివరించారు. 2030 కామన్వెల్త్ గేమ్స్‌లో మన్యం జిల్లా విద్యార్థులు ప్రతినిధులుగా ఉండాలనేది మన లక్ష్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో ప్రతిరోజూ ఒక గంట ఆటలు తప్పనిసరి చేశామని తెలిపారు. పూర్వ విద్యార్థులు తమ పేరు మీద లేదా కుటుంబ సభ్యుల పేరు మీద పాఠశాలకు స్పోర్ట్స్ కిట్లు అందజేయాలని కోరారు. భామిని మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఇప్పటికే ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు పంపామని, టెన్త్ పాస్ పర్సంటేజీ ఆధారంగా జూనియర్ కళాశాల ఏర్పాటుకు కూడా కచ్చితంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి చేసే ఏరోబిక్ డ్యాన్స్ మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని, ఆఫీసుల్లో కూడా దీనిని అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన కలెక్టర్, అక్కడ ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం అక్కడ రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను బహూకరించారు. మన్యం డాన్స్ వేయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు

– వృద్దులకు మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ



పాచిపెంట, జనవరి 18, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు గూడెపు యుగంధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రమైన పాచిపెంట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. వర్ధంతి వేడుకలకు పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు తరలివచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు యుగంధర్, సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, పాచిపెంట ఎంపీటీసీ ఉమామహేశ్వరరావుల చేతుల మీదుగా పేదలకు చీరలు దుప్పట్లు రగ్గులు పంపిణీ చేశారు. చీరలు, రగ్గులు పంపిణీ కార్యక్రమానికి 300 మంది వరకు పేదలు విచ్చేసి అందుకున్నారు. మహానటుడు,మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గొప్పతనం గురించి ఒక్కసారిగా గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు గుమ్మడి సంధ్యారాణి ఆదేశాలతో పాచిపెంట మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధర్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. వర్ధంతి వేడుకలలో అన్న ఎన్టీఆర్ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. నివాళుల కార్యక్రమం అనంతరం పేదలకు వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. రామారావు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తెలుగుజాతి గొప్పతనం దేశ నలుమూలల ప్రాకిందని రకరకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల ఆదుకున్నారని యుగంధర్ అన్నారు. వర్ధంతి వేడుకలకు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం బలరాం, పార్టీ మండల ఉపాధ్యక్షులు పోలినాయుడు, యూత్ అధ్యక్షులు చల్ల కనక రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు, పంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమానులు తదితరులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ నిర్దిష్ట ప్రమాణాలతో పనిచేస్తుంది



పార్వతీపురం, జనవరి 18, మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ప్రజలు కోరుకున్న పరిపాలన సాగడం లేదని పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తినమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుత ప్రభుత్వం ఏవైతే హామీలు ఇచ్చారో ఆ హామీలు ప్రజలకు అందుబాటులో లేకపోవడం బాధాకరమని ఈ సందర్భంగా తెలియజేశారు ముఖ్యంగా పార్వతీపురం మన్యం జిల్లాలో పీడిస్తున్న సమస్యల పట్ల నాయకులు అలాగే ప్రభుత్వ అధికారులు చిత్త శుద్ధితో లేరని మన్యం జిల్లాలో పిడుస్తున్న సమస్యల పట్ల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు రైతుల ఆవేదన, మన్యంలో ఏనుగుల సంచారం, రోడ్ల సమస్య, ప్రజా సంబంధాల సమస్య మన్యం జిల్లాను పట్టిపీడిస్తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు ఈ సమస్యలు పరిష్కారానికై భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని సందర్భంగా రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తనదైన పాత్ర పోషిస్తుందని పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్ తెలిపారు కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి గ్రామస్థాయి కమిటీలను బోలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రకటన విడుదల చేశారు ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో పార్వతిపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొక్కాపు వెంకటరమణ, పట్ల సింగు రవికుమార్, పుచ్చల ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాడి నారాయణరావు తదితరులు పాల్గొని ప్రకటన విడుదల చేశారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా పనిచేస్తామని సందర్భంగా తెలిపారు.

## చోడపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం

– కర్రి వెంకటరమణ ఆధ్వర్యంలో తరలివచ్చిన పెద్దలు మహిళలు



యువకులు

అచ్చుతాపురం జనవరి 19 మేజర్ న్యూస్..చోడపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు కర్రి వెంకటరమణ ఆధ్వర్యంలో తెలుగువారి గర్వకారణం, లెజెండరీ నటుడు, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా అలాగే అన్న నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసిన పంచాయతీ గ్రామ అధ్యక్షులు కర్రి వెంకటరమణ చేతుల మీదుగా పూలమాలవేసి నవ్వాలనిపించారు ఆయన మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపం తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహావ్యక్తిత్వం. తెలుగు జాతి గర్వంగా తలెత్తుకునేలా చేసిన మహానాయకుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శతకోటి నమస్సులు తెలియజేస్తూ ఆయనకు ఘన నివాళులు ఇవ్వడం జరిగింది అలాగే పూడిమడక గ్రామంలో చూడు పిల్లి గ్రామంలో 20 సంవత్సరముల నుండి ఈ ప్రతి రోజూ అనేకమంది రోగులకు శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య అవసరాల కోసం రక్తం అత్యవసరంగా మారుతోంది కనుక చోర్డపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు గారు ప్రతి సంవత్సరం 2 సార్లు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు, అయితే ప్రత్యేకంగా సుమారుగా ఏటా 1000 యూనిట్స్ రక్తం ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ నుండి అనేక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారికి, చోడపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులుకర్రి వెంకటరమణ పిలుపు మేరకు యువకులు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయహో ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు భాగస్వాముల కాబడిన ప్రతి ఒక్కరికి కర్రి వెంకటరమణ పేరు పేరున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలవరపు సన్యాసిరావు కాకి శ్రీను కాకి శంకర్ కాకి వెంకటేష్ పోలవరపు పారి నాయుడు అల్లుడు దేవుడు రామస్వామి అనుసూరి స్టాలిన్ మహిళలు యువకులు తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంగళవరపు పేట లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మునగపాక, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలో మంగళవరపుపేట గ్రామంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవరపు పేట పాటిపల్లి గ్రామంలో స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ మొల్లెటి సత్యనారాయణ,టిడిపి గ్రామ శాఖ ఆడారి అబ్బాయి నాయుడు, మండల జనసేన నాయకులు ఆడారి గోవిందరావు,పాటిపల్లి టిడిపి యూనిట్ ఇన్చార్జ్ ఆడారి జగన్నాథ రావు, జనసేన నాయకులు గొల్లవిల్లి త్రిమూర్తులు,బిజెపి నాయకులు బిశెట్టి అప్పలనాయుడు,టిడిపి నాయకులు కోయిలడ పరుశురాం టిడిపి గ్రామ సెక్రెటరీ కోయిలాడ రాజు, టిడిపి సీనియర్ నాయకులు ఎల్లపు సాంబమూర్తి మరియు మళ్ల భాస్కరరావు ఎల్లపు లక్ష్మీనారాయణ ఎల్లపు పూర్ణ చంద్రరావు సరగడం తిరుమూర్తి టిడిపి అభిమానులు గ్రామ ప్రజలు మరియు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జరిగింది.

# పరవాడ మండలంలో రేపటినుండి పశు ఆరోగ్య శిబిరాలు



**పరవాడ, జనవరి 18, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులు, పశుపో షకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది.రేపటినుండి ఈనెల 31 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించింది.పశువులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వాటి అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారిం చేందుకు పశు బీమా పథకాన్ని ఒకేసారి అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు 19వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి తద్వారా పశువులకు ఉచిత వైద్యసేవలు అందించ నున్నారు.పశువులకు అనగా లేగదూడలకు,గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వడంతో పాటు ఈ 13 రోజులు పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే జ్వరము, జీర్ణ సమ స్యలు, గాయాలు వంటి వాటికి ఈ శిబిరాలలో చికిత్సలు చేస్తారు. పరాన్నజీవుల నియంత్రణకు డి-వార్మింగ్, అంటువ్యాధుల నుంచి రక్షణకు వ్యాక్సినేషన్,ఎదకు రాని పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు,గర్భ ధారణ, పాల ఉత్పత్తి, పోషణపై వైద్యుల సలహాలు, పశువుల సంరక్షణ, పోషకాహారంపై అవగాహన కల్పించనున్నారు. తద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి పాల దిగుబడి, ఎదుగుదల ఉత్పాదకత పెరగనున్నాయి.

### - పశుబీమా పథకం

పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుబీమా పథకంపై రైతులకు అవగాహన కల్పించనున్నామని డాక్టర్ రామకృష్ణ కీర్తి పేర్కొన్నారు.ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు,పందులకు పశు బీమా వర్తిస్తుంది. వాటి అకాల మరణం వలన పోషకులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి ఈ పశుబీమా పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది అని తెలిపారు.ఈ పథకం కింద బీమా ప్రీమియంపై 85 శాతం ప్రభుత్వం రాయితీ ఇచ్చింది. రైతులు కేవలం 15 శాతం చెల్లిస్తే సరిపోతుంది. పశువు మరణించిన వెంటనే అవసరమైన ధ్రువీకరణ పూర్తయిన తరువాత బీమా పరిహారం నేరుగా రైతు బ్యాంకు ఖాతాలోకి జమ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరవాడ పశుసంవర్ధకశాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి కోరారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు అదే సమయంలో పశు బీమా పథకంలో నమోదు చేసుకోవచ్చన్నారు.

### - బీమా వివరాలు ఇలా..

ఒక రైతుకు గరిష్టంగా 10 ఆవులు లేదా గేదెలు, 100 గొర్రెలు లేదా మేకలు, 50 పందులకు బీమా పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది అని వారు తెలిపారు.ఈ పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగపరుచుకోవాలని డా.కీర్తి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం

రైతులు, పశుపో షకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది.రేపటినుండి ఈనెల 31 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించింది.పశువులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వాటి అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారిం చేందుకు పశు బీమా పథకాన్ని ఒకేసారి అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు 19వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి తద్వారా పశువులకు ఉచిత వైద్యసేవలు అందించ నున్నారు.పశువులకు అనగా లేగదూడలకు,గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వడంతో పాటు ఈ 13 రోజులు పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే జ్వరము, జీర్ణ సమ స్యలు, గాయాలు వంటి వాటికి ఈ శిబిరాలలో చికిత్సలు చేస్తారు. పరాన్నజీవుల నియంత్రణకు డి-వార్మింగ్, అంటువ్యాధుల నుంచి రక్షణకు వ్యాక్సినేషన్,ఎదకు రాని పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు,గర్భ ధారణ, పాల ఉత్పత్తి, పోషణపై వైద్యుల సలహాలు, పశువుల సంరక్షణ, పోషకాహారంపై అవగాహన కల్పించనున్నారు. తద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి పాల దిగుబడి, ఎదుగుదల ఉత్పాదకత పెరగనున్నాయి.

- పశుబీమా పథకం

పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుబీమా పథకంపై రైతులకు అవగాహన కల్పించనున్నామని డాక్టర్ రామకృష్ణ కీర్తి పేర్కొన్నారు.ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు,పందులకు పశు బీమా వర్తిస్తుంది. వాటి అకాల మరణం వలన పోషకులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి ఈ పశుబీమా పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది అని తెలిపారు.ఈ పథకం కింద బీమా ప్రీమియంపై 85 శాతం ప్రభుత్వం రాయితీ ఇచ్చింది. రైతులు కేవలం 15 శాతం చెల్లిస్తే సరిపోతుంది. పశువు మరణించిన వెంటనే అవసరమైన ధ్రువీకరణ పూర్తయిన తరువాత బీమా పరిహారం నేరుగా రైతు బ్యాంకు ఖాతాలోకి జమ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరవాడ పశుసంవర్ధకశాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి కోరారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు అదే సమయంలో పశు బీమా పథకంలో నమోదు చేసుకోవచ్చన్నారు.

- బీమా వివరాలు ఇలా

ఒక రైతుకు గరిష్టంగా 10 ఆవులు లేదా గేదెలు, 100 గొర్రెలు లేదా మేకలు, 50 పందులకు బీమా పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది అని వారు తెలిపారు.ఈ పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగపరుచుకోవాలని డా.కీర్తి తెలిపారు.

## ఘనంగా కొత్తూరులో ఎన్టీఆర్ కు నివాళులు



**అనకాపల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు మేజర్ గ్రామ పంచాయతీలో మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బర్ల నాగరాజు ఆధ్వర్యములో కొత్తూరు జంక్షన్లోని ఎన్టీఆర్ చిత్రపటానికి, రామాపురం గ్రామంలోనిలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో టీడీపీ నాయకులు మెడిశెట్టి సత్తిబాబు, పందాల సత్య గోవింద, మేడిశెట్టి నూకరాజు, కోన శ్రీను, వర్మ, అయిత లక్ష్మణ్, గజ్జి శ్రీను, గ్యాస్ అప్పారావు, వీరమాచినేని శ్రీను, సిరా జోగినాయుడు, పప్పల రామకృష్ణ, మళ్ళ అప్పారావు, చెక్కా రాంబాబు, మద్దాల రవి, అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు




**పాయకరావుపేట, జనవరి 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు పాయకరావుపేటలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై జంక్షన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,గొర్రెల రాజబాబు,మజ్జూరి నారాయణరావు,గూటూరు శ్రీను,బొంది కాశీ విశ్వనాథ్,చింతకాయల రాంబాబు, ముంజులూరి దుర్గాప్రసాద్,చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం




**డుంబ్రిగూడ, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయిలో రహదారి ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని డుంబ్రిగూడ ఎస్ఐ సురేష్ తెలిపారు. స్థానిక గిరిజనులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులకు రహదారి భద్రతకు సంబంధించిన ముఖ్య సూచనలు వివరించి, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, అధిక వేగాన్ని నివారించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ.. చాపరాయి పర్యాటక కేంద్రంలో వారాంతాలు, పండుగ రోజుల్లో పర్యాటకుల రాకపోకలు అధికంగా ఉంటాయని తెలిపారు. ఈ సమయంలో అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అనుసరించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, చిన్న నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు.

## ఎన్టీఆర్ సేవలు స్ఫూర్తిదాయకం

**- తెలుగు ప్రజలు గర్వించదగ్గ మహనీయులు**

**- ఎన్టీఆర్కు ఘన నివాళులు**



**శ్రీకాకుళం, జనవరి 18, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం పొంది, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసి జాతీయస్థాయిలో తెలుగువారి పౌరుషాన్ని చాటి చెప్పిన మహనీయులు స్వర్గీయ ఎన్టీఆర్ అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. తెదేపా పార్లమెంటు జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ తో కలిసి తెదేపా వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ పరిపాలనలో తీసుకొచ్చిన సంస్కరణలు, సేవలను, పరిపాలన దక్షతను స్మరించుకున్నారు. మండల వ్యవస్థ ఏర్పాటు, ఆస్తిలో మహిళలకు సమాన హక్కు వంటి ఎన్నో ప్రజాహిత సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయులు ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్ సేవలు స్మరించుకున్నారు. పార్టీ శ్రేణులతో కలిసి శ్రీకాకుళం నగరం 7 రోడ్ల కూడలి , సూర్య మహల్ జంక్షన్ జంక్షన్ల వద్ద, 80 ఫీట్ తెదేపా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకుంటూ, మహనీయుని ఆశయాలు కొనసాగించేందుకు అందరమూ సమిష్టిగా కృషి చేద్దామని, ప్రజలకు సుపరిపాలన అందించేందుకు నిరంతరం శ్రమిద్దాం అని పేర్కొన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గం తెదేపా నాయకులు, పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు, మండల, నగర పార్టీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు, ఎన్టీఆర్ అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్న టిడిపి శ్రేణులు



**అరకులోయ, జనవరి18, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రజలకు చేసిన సేవలను అరకులోయ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు స్మరించుకున్నారు.ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా అరకు లోయ ముఖ ద్వారంలోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి తెలుగుదేశం పార్టీ(టిడిపి) శ్రేణులు ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు యుగపురుషుడని,తెలుగు జాతిని ఎవరెస్ట్ శిఖరమంతా ఎత్తున నిలిపిన ఎన్టీఆర్ ను ఎన్నటికీ మరువలేమని ఆయన పేర్కొన్నారు.గిరిజనులకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన సృష్టించిన ఒరమడిని గుర్తు చేస్తూ,తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ నిలిచిపోయారన్నారు. తెలుగు ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని,ప్రజల వద్దకు పాలనను తీసుకొచ్చి ఎక్కడో కార్యాలయాలకు పరిమితమైన అధికారులను ప్రజల చెంతకు వచ్చేలా చేసినటువంటి మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన తెలిపారు.ఓటును వినియోగించలేని పరిస్థితి నుంచి ఇది మా హక్కు అనే స్థాయికి తీసుకొచ్చినటువంటి వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. మరణం లేని వ్యక్తిని తెలుగు ప్రజలు బ్రతికున్నంత కాలం ఆయన బ్రతికే ఉంటారన్నారు.ఎన్టీఆర్ సృష్టించిన నూతన రాజకీయ ఒరమడి ఒక చరిత్రని,అటు సినిమా రంగంలోనూ,ఇటు రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ నలుమూలల చాటిన గొప్ప నాయకుడని ఎస్.దొన్నుదొర అభిమానించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకోయి.మహదేవ్,మాజీ టిడిపి మండలశాఖ అధ్యక్షుడు శెట్టి.బాబురావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ బొరి బొరి. లక్ష్మి,మాజీ ఫైనాన్షియల్ డైరెక్టర్ బూర్జ బారికి.లక్ష్మి,పెదలబుడు మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ పాడి చందు నిర్మల,సీనియర్ టిడిపి నాయకుడు షేక్ అబ్దుల్ రెహమాన్,చినలబుడు పంచాయతీ మాజీ సర్పంచ్ వంతల.పూర్ణ, పార్టీ నాయకులు చట్టు. అప్పలరాజు,సద్దు,మాజీ మండల మహిళ అధ్యక్షురాలు వంతల. ద్రౌపతి,టిడిపి నాయకురాలు నూకరత్నం.బూత్ ఇన్చార్జి పాడి.మినోతి,టిడిపి సీనియర్ నాయకుడు కిల్లో.శ్యామ్, మాజీ బ్యాంక్ డైరెక్టర్ కొర్రా. భీమన్న,మండల కార్య నిర్వాహక కార్యదర్శి రాజు, మాడగడ మాజీ సూపర్ ఎంపిటిసి వంతల.వెంకట్రావు, సీనియర్ నాయకుడు డి. రమేష్,వార్డు నెంబర్ కిల్లో. నాగరాజు,పెదలబుడు మేజర్ పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు బోయి. దామోదర్,చినలబడు పంచాయతీ అధ్యక్షుడు పాంగి.భగత్,క్లస్టర్ ఇన్చార్జి కిల్లో.మోహన్, బస్కి వైస్ ప్రెసిడెంట్ కొర్రా.బాలరాజు, ప్రధాన కార్యదర్శి కామేష్, టిడిపి సర్పంచులు, ఎంపిటిసిలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన జండా ఆవిష్కరణ

**- పార్టీ బలోపేతమే లక్ష్యం - గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తా - సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, నాయకురాలు భవాని**



**ఎల్ఎన్ పేట, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలోని మిరియాపల్లి పంచాయతీ,వాడవలస గ్రామంలో పాతపట్నం జనసేన నాయకురాలు కొరికాన భవాని, సుడా చైర్మన్ రవి కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జనసేన జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకురాలు కొరికాన భవాని నాయకత్వాన్ని ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో వ్యాప్తిచేయాల్సిన అవశ్యకత మనందరిలో ఉందన్నారు. జనసేన పార్టీలో ఉన్నటువంటి ముఖ్యఉద్దేశ్యం ఏమిటంటే భారత రాజకీయాలలోకాని, రాష్ట్ర రాజకీయాలలోకాని అవసరం లేకపోయినా ప్రజలకోసం ప్రజల అభ్యుదయం కోసం జనసేన పార్టీ ప్రజల పట్ల ఎప్పుడూ పనిచేస్తుందన్నారు. అదేవిధంగా పాతపట్నం నియోజకవర్గంలో కానీ ఈ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో కానీ త్రాగునీరు, సాగునీరు, అన్ని వర్గాల ప్రజానికానికి గాని కొరికాన పౌండేషన్ ద్వారా తమ సొంత నిధులతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు ఈ జిల్లాలో కాని పాతపట్నం నియోజకవర్గంలో చేపట్టాలంటే వారి నాయకత్వాన్ని మరింత ప్రజల్లో తీసుకువెళ్లాల్సిన అవసరం మనందరిలో ఎంతైనా ఉందన్నారు. అలాగే స్థానిక సర్పంచ్ లుకలాపు సుధీర్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు వచ్చినా ప్రజలకు కావాల్సినవి త్రాగునీరు, విద్య, వైద్యం ప్రధానమైనవని ప్రస్థుతం పేదవారు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేసుకోవాలంటే తన జేబులో ఉన్న డబ్బులు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి నేడు దాపురిస్తోందన్నారు. అలాంటి పరిస్థితి లేకుండా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి వర్యులు దృష్టికి తీసుకువెళ్లి పేదవారికి సక్రమంగా వైద్యం అందేల చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మిరియాపల్లి, వాడవలన గ్రామాలకు వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని, రోడ్లు నిర్మించాలనికోరారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడాచైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ రైతులకు భరోసా, యువతకు భవిష్యత్ ఎటువంటి అవినీతి లేని నాయకత్వం, కులమతాలకు అతీతంగా జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు. గ్రామంలో ప్రతీ ఒక్కరూ జన సైనికులుగా మారాలని ప్రజలకు వివరించారు. వాడవలన జనసైనికులు మాట్లాడుతూ. గ్రామస్థులు వంశధార నదిలో స్నానం చేసేందుకు వెళితే చీకటిగా ఉంటోందని అక్కడ విద్యుత్ లైట్లు ఏర్పాటుచేయాలని, గ్రామంలో పాఠశాల, స్మశాన వాటిక ఏర్పాటు, వాడవలస కు ధనుకువాడకు మధ్య పైపు కల్వర్టు ఏర్పాటు చేయాలని వారు కోరారు. వెంటనే సుడాచైర్మన్ రవికుమార్ కలుగజేసుకొని జనసైనికుల కోరిక మేరకు నమస్యల్ని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిరమండలం మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి రామ క్రిష్ణ, మండల అధ్యక్షులు కొల్లా రవీంద్ర, ఏఎంసి డైరెక్టర్ పిరియా నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల

## పరవాడలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం



**పరవాడ, జనవరి 18, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఏపీ ఆయిల్ సైడ్ చైర్మన్, పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ పరవాడలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని గండి బాబ్జీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిక్కోలులో నేటి నుంచి ఆదిత్యుని ప్రభ..

## - కళాకారుల సందడి.. సాంస్కృతిక కేళి - రథసప్తమి వేడుకల పూర్తి షెడ్యూల్ ఇదే!

**శ్రీకాకుళం, జనవరి 18, మేజర్‌న్యూస్:** సూర్య భగవానుడి జన్మదినోత్సవమైన రథసప్తమిని పురస్కరించుకుని శ్రీకాకుళం నగరం ఆధ్యాత్మిక సాంస్కృతిక వేదికగా మారనుంది. ఈ నెల 19 నుంచి 24 వరకు ఆరు రోజుల పాటు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా వేడుకలను నిర్వహిస్తోంది. ఈ ఉత్సవాల్లో ప్రతి రోజూ ప్రజలను అలరించేలా క్రీడలు, సాహసయాత్రలు, అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలను ఖరారు చేశారు. తొలి మూడు రోజులు (జనవరి 19, 20, 21): వేడుకల ప్రారంభం నుంచే నగరంలో సందడి మొదలుకానుంది. హెలీరైడ్స్: ప్రతిరోజూ ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు డచ్ బిల్డింగ్ వేదికగా హెలీరైడ్స్ సాహసయాత్రలు నిర్వహించనున్నారు. క్రీడా సంబరాలు: ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్స్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ క్రీడా పోటీలు జరగనున్నాయి. వినోద కేంద్రం: ప్రతిరోజూ సాయంత్రం 5:00 నుండి రాత్రి 10:00 గంటల వరకు కె.ఆర్. స్టేడియంలో ఫుడ్ ఎగ్జిబిషన్, కిడ్స్ ప్లే ఏరియా అమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రజలకు అందుబాటులో ఉంటాయి. జనవరి 22: భక్తి, హాస్య జల్లులు ఉదయం 7:00 గంటలకు 80 ఫీట్ల రోడ్డులో నిర్వహించే మెగా సూర్య నమస్కారాలతో ఈ రోజు ప్రత్యేకం కానుంది. సాయంత్రం 5:00 గంటల నుంచి కె.ఆర్. స్టేడియంలో భారతి రమేష్ ఆర్కెస్ట్రా, శ్రీ సాయి శివ నృత్య కళా నికేతన్ ప్రదర్శనలు ఉంటాయి. దుంపల ఈశ్వరరావు గారి శాస్త్రీయ, జానపద సంగీతం, మావుడూరి బ్రదర్స్ మ్యూజికల్ షో అలరించనున్నాయి. రాత్రి 7:00 గంటల నుండి పవన్ బ్యాండ్, మిమిక్రీ షోతో పాటు ప్రముఖ గాయకుడు గోరెటి వెంకన్న గళం విప్పనున్నారు. జబర్దస్త్ టీమ్ (ఇమ్మాన్యుయేల్, నూకరాజు, రియాజ్, ఆసియా) కామెడీ షో దాని తర్వాత బాణాసంచా ప్రదర్శన హైలైట్‌గా నిలవనున్నాయి. జనవరి 23: శోభాయాత్ర - లేజర్ షో మధ్యాహ్నం 2:00 గంటల నుండి డే అండ్ నైట్ జంక్షన్ నుంచి అరసవల్లి వరకు కన్నుల పండువగా శోభాయాత్ర సాగనుంది. సాయంత్రం 5:00 గంటల నుంచి రాజు బ్రదర్స్ సాక్సోఫోన్, నీరజ సుబ్రహ్మణ్యం శాస్త్రీయ నృత్యం, ఆరోహి మ్యూజికల్ అకాడమీ షోలు ఉంటాయి. రాత్రి 7:00 గంటల నుంచి జబర్దస్త్ రామ్ ప్రసాద్ టీమ్ కామెడీ, యాంకర్ సౌమ్య రావు నిర్వహణలో ఖన్నా మాస్టర్ 'డి-డాన్సర్ణ బృందం నృత్యాలు ఉంటాయి. పల్సర్ బైక్ రమణ బృందం జానపద గీతాల సందడితో పాటు అద్భుతమైన లేజర్ షో నిర్వహించనున్నారు. జనవరి 24: ముగింపు వేడుకల్లో ప్రఖ్యాత సంగీత దర్శకుడు థమన్ లైవ్ కాన్సర్ట్ చివరి రోజు సాయంత్రం సెలబ్రిటీలు అక్ష ఖాన్, మణికంఠ, తేజస్వినిల ప్రదర్శనలు, తన్మయి శాస్త్రీయ నృత్యం, గణపతి శర్మ యామిని కర్రిల మ్యూజికల్ షోలు ఉంటాయి. రాత్రి 7:00 గంటల నుండి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ లైవ్ కాన్సర్ట్ జరగనుంది. ఈ కార్యక్రమానికి సినీ నటుడు ఆది ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, యాంకర్లు సాయికుమార్, చంద్రికలు సందడి చేయనున్నారు. వేడుకల ముగింపులో భాగంగా ఆకాశంలో కళ్లు చెదిరే డ్రోన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అదేరోజు అర్ధరాత్రి నుంచి సూర్య భగవానుడు నిజరూప దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది.

## శ్రీకాకుళంలో సైన్స్ సంబరం.. నేటి నుంచే ప్రదర్శన!

**శ్రీకాకుళం, జనవరి 18, మేజర్‌న్యూస్:** జిల్లాలో రథసప్తమి వేడుకలను పురస్కరించుకుని విద్యార్థుల్లో వైజ్ఞానిక అభిలాషను పెంపొందించేందుకు భారీ సైన్స్ ప్రదర్శన సిద్ధమైంది. జిల్లా కలెక్టర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలోని 'సిల్వర్ జూబ్లీ ఆడిటోరియం'లో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. సోమవారం జనవరి 19 నుంచి ఈ నెల 25 వరకు వారం రోజుల పాటు ఈ ప్రదర్శన కొనసాగనుంది. ఇంజినీరింగ్ కాలేజీల భాగస్వామ్యం సాధారణ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించడం, విద్యార్థులను పరిశోధనల వైపు మళ్లించడమే లక్ష్యంగా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. దీనికోసం జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలు తమ వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించనున్నాయి. వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల) శివాని ఇంజినీరింగ్ కళాశాల (చిలకపాలెం) ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాల (టెక్కలి) ఐఐఐటీ - ఆర్జీయూకేటీ (ఎచ్చెర్ల) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ ఇంజినీరింగ్ విభాగం ఈ విద్యా సంస్థలకు చెందిన నిపుణులైన విద్యార్థులు తమ ఆవిష్కరణలను సందర్శకులకు వివరించనున్నారు. ఈ మేరకు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లకు జిల్లా యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రదర్శన విజయవంతానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చారు. వారం రోజుల పాటు సాగే ఈ విజ్ఞాన జాతరకు విద్యార్థులు, మేధావులు, సాధారణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని అధికారులు కోరుతున్నారు.

# ఎన్ టి ఆర్ 30వ వర్ధంతి సందర్బంగా పూడిమడక లో మెగా రక్త దానశిబిరం



**అచ్చుతాపురం, జనవరి 18, మేజర్‌న్యూస్:** పూడిమడక గ్రామంలో మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేరుగు బాపునాయుడు ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు గారు 30వ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగింది 95 మంది బ్లడ్ డొనేట్ చేశారు అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కార్యకర్తలకు ప్రజలకు రోగులకు పండ్లు మిఠాయిలు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు చనిపోయే 30 సంవత్సరాల అవుతున్న ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ ఇప్పటికీ ఆయన వర్ధంతి ప్రతి గ్రామంలోనూ ప్రతి వీధిలోను అంగరంగ వైభవంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించుకోవడం ఆయన సినీ జీవితంలో రాజకీయ జీవితంలో ప్రజలకు చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉండిపోతాయన్నారు అలాంటి గొప్ప వ్యక్తికి చనిపోయిన బ్రతికి ఉన్నట్లుగానే ఇప్పటికీ ప్రజలు ఆయన కీర్తిని మరించుకుంటూ ఆయన జన్మదిన వేడుకలు గాని ఆయన వర్ధంతి వేడుకలు కానీ చాలా గొప్పగా చేసుకుంటున్నారు ఆయన స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు సేవ చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని సందర్భంగా చెప్పారు అలాగే పూడిమడక గ్రామంలో మత్స్యకార గ్రామం అయినప్పటికీ మత్స్యకార యువత అందరూ ఎన్టీఆర్ వర్ధంతి కి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రక్తదానం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు ప్రమాదాల్లో యాక్సిడెంట్లో అనారోగ్య సమయాల్లో ప్రాణాలు కొట్టుమిట్టాడు తున్న వారికి రక్తం అందించి వారి ప్రాణాలు కాపాడడం ఇంతకంటే గొప్ప విషయం ఏది ఉండదని చెప్పారు మత్స్యకార గ్రామాలలో కూడా యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు నాకు తెలిసి సుమారు 20 సంవత్సరములుగా మెరుగు బాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం కూడా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఆయనకు ఘనంగా నివాళు లర్పించడం అలాగే సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటరావు మాజీ ఉపసర్పంచ్ గంగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వము పాడి పరిశ్రమమును అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తుంది

## - గోడ పత్రిక ను ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే ఎం ఈ ఆర్



**రణస్థలం, జనవరి 18, మేజర్‌న్యూస్:** పశు ఆరోగ్య శిభిరాలకు సంబందించిన పోస్టర్ ను ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తన క్యాంప్ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని, పశువుల ఆరోగ్య భద్రత కోసం రేపటి నుండి పలు పంచాయతీ లలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసిందని, రైతులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు లంక శ్యామలరావు, పిసిని జగన్నాధంనాయుడు, పిన్నింటి భానోజీ నాయుడు,కోరాడ వెంకటరమణ, మజ్జి వెంకటరమణ మరియు పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

# పేదల పాలిటి దేవుడు ఎన్టీఆర్

## - ప్రగడ నాగేశ్వరరావు



**మునగపాక, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాకలో మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ సహకారంతో పేదలకు 200 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ప్రగడ నాగేశ్వరరావు స్వయంగా పేదల చేతుల మీదుగా దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవరకార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, గ్రామ శాఖ టిడిపి అధ్యక్షులు దాడి శివ,క్లస్టర్ ఇంచార్జ్ కాండ్రేగుల శంకర్, అరబుపాలెం భూత్ ఇంచార్జ్ ఆడారి యోగేశ్వరరావు, అనకాపల్లి ఆవకాల సంఘశీ చైర్మన్ ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు, కార్యకర్త లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం



**దేవరాపల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:** టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని టీడీపీ పార్టీ రావికమతం మండల పరిశీలకుడు, దేవరాపల్లి మండల మాజీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ అన్నారు. మండలంలోని ఎన్ గజపతినగరంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎం.అలమండ తెదేపా సీనియర్ నాయకుడు పోతల నాయుడు మాట్లాడుతూ భారతరత్న పురస్కారానికి ఎన్టీఆర్ కు అన్ని అర్హతలున్నా ఇంకా ఆలస్యం కావడం ఎంతో దురదృష్టకరమన్నారు. సంక్షేమ పథకాలకు ఆధ్యుడైన ఎన్టీఆర్ తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని చెప్పారు. అలాగే రైవాడలో వారాధి అప్పారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్యదైవం యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమాలలో పార్టీ సీనియర్ నాయకులు కర్రి నాయుడు, చల్లా నానాజీ, పాచిలి కృష్ణ, తమడాన ప్రసాద్, బండారు శ్రీరామ్మూర్తి, ముక్కు ఈశ్వరరావు, బొడ్డు నరసింహ పాత్రుడు, సిరికి సన్యాసినాయుడు, సిరికి శ్రీనివాసరావు, దాయిరి దేముడు, ములగుమ్మి నారాయణ, రైవాడలో గ్రెడ్డి కొండలరావు, చల్లా శ్రీను, చల్లా రామకృష్ణ, వారాది రమణ, వారది కృష్ణ, చెల్లి బోయిన తాతయ్యలు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూడు, గుడ్డ, ఇల్లు తో పేదవాని తలుపు తట్టింది యన్టీఆర్

**- సంక్షేమ పథకాలు అమలుకు జీవం పోసింది తెలుగుదేశమే**



**కొత్తూరు, జనవరి 18, మేజర్‌న్యూస్:** అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కూడు గుడ్డ, ఇల్లు, తదితర సంక్షేమ పథకాలకు జీవం పోసి పేదవాని గడప తట్టింది స్వర్గీయ నందమూరి తారక రామారావే నని మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు అన్నారు. యన్టీఆర్ ముప్పైవ వర్ధంతి పురస్కరించుకొని ఆయన స్వగృహం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తులసీ వర ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా యన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పేదవాని అన్నం గిన్నె గా పిలువబడే రెండు రూపాయలు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి పేదబడుగు ప్రజల ఆకలి బాధ తీర్చిన నాయకుడని, అన్నారు.నిలువ నీడ లేని పేదలకు పక్కా గృహాలు మంజూరు చేసింది యుగపురుషుడు యన్టీఆర్ అని అన్నారు.తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలలో అధికారం లోనికి రావడం ప్రపంచం లో ఒక్క తెలుగుదేశం పార్టీ అని అన్నారు. దేశం లో సంక్షేమ పథకాలకు బీజం వేసింది స్వర్గీయ యన్టీఆర్ అని అన్నారు.వర్ధంతి కార్యక్రమంలో పేద బడుగు వర్గాల ప్రజలు అభ్యున్నతికి కృషి చేసిన సేవలు గూర్చి పలువురు నేతలు కొనియడారు. కార్యక్రమం లో యల్ తులసీ వర ప్రసాదరావుతో సహా సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు, బోర శ్రీరాములు, ఎంపిటిసి ప్రతినిధి బిల్లింగి సంజీవరావు, పడాల వెంకట కృష్ణ , కోయిలపు సంజీవరావు, చల్ల ధర్మారావు, దుప్పల వాసు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట పెన్నిధి స్వర్గీయ ఎన్టీఆర్ణ



**మెలియాపుట్టి, జనవరి 18, మేజర్‌న్యూస్:** పేదల పాలిట పెన్నిధి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గం సెక్రటరీ(కార్యనిర్వాహణ కార్యదర్శి) అనపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మెలియాపుట్టి మండల కేంద్రంలో దివంగత నేత ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో అరాచకాలు, దాడులు, ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్న తరుణంలో బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల వారి ఆర్థనాదాలు విన్న ఎన్టీఆర్ తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆంధ్ర రాష్ట్రంలోని పేద ప్రజల కోసం కూడు, గూడు, నీడ,నినాదంతో వారి రుణం తీర్చుకోవాలని ప్రజలే దేవుళ్ళు-సమాజమే దేవాలయం అనే నినాదంతో హైదరాబాదు నడిబొడ్డున తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన యుగపురుషుడు నందమూరి తారకరామారావు అని అన్నారు. భౌతికంగా తెలుగు ప్రజలకు దూరమైన వారి గుండెల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి పదవి చేపట్టాక పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు.అందులో భాగంగానే రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, సగం ధరకే దుస్తులు, మహిళలకు ఆస్తిలో హక్కు ఇలా అనేక పథకాలు పేద ప్రజల కోసం అందించారన్నారు . ఇంటింటికి దీపం పథకం అందించారన్నారు.పటేల్, పట్వారి వ్యవస్థ రద్దు చేయడంలో ఎన్టీఆర్ ప్రముఖ పాత్ర పోషించారు. పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, మాలతి శ్రీధర్, వసంత్, రామకృష్ణారెడ్డి, కాల రామ్మూర్తి, బోను మన్మధరావు, నక్కల సీతయ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు గ్రామాలలో వైభవంగా తీర్ధ మహోత్సవాలు



**దేవరాపల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో గ్రామ దేవతలు, పేరంటాలమ్మ తీర్థాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. నాగయ్యపేటలో గండి మారమ్మ అమ్మవారు, వాకపల్లిలో శ్రీరాములు, ఏ.కోత్తపల్లి, ముత్యమాంబ, వేచలం పైడితల్లి అమ్మవారి తీర్థాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ నాలుగు గ్రామాలలో తీర్ధ మహోత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో గ్రామీణ ప్రాంతాలు కళకళలాడాయి. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఆయా గ్రామాల కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ తీర్థాలను పురస్కరించుకొని నాగయ్య పేటలో కబడ్డీ పోటీలు, వాకపల్లిలో కబాడీ, వాలీబాల్ పోటీలు, ఏ. కొత్తపల్లిలో ముగ్గుల పోటీలు, మహిళల కోలాటం, విడతల పోటీలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తీర్థం సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# ఎన్ టి ఆర్ 30 వర్ధంతి ఘుమంగా నిర్వహించారు




**అచ్చుతాపురం, జనవరి 18, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు ఎలమంచిలి సీనియర్ నాయకులు కూనిశెట్టి రమణ నియోజవర్గ తెలుగు యువత నాయకులు కుంద్రపు వెంకు నాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పంచదారల పైడికొండ, దోసూరు అప్పలరాజు,కట్టుమూరి శ్రీను, దోసూరు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో ఎన్టీఆర్ కు ఘన నివాళి



**దేవరాపల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఆదివారం స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మండల టీడీపీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన రాజకీయ ప్రస్థానం, పేదల పట్ల చూపిన మమకారాన్ని నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అలమండ, దేవరాపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె గోవింద, పూడి సత్య రావు, గుల్లిపల్లి మురళి, గుల్లిపల్లి అర్జున రావు, అల్లు శ్రీనివాసరావు, కొల్లి ఈశ్వరరావు, సబ్బవరపు మాలిబాబు, పేరు నాయుడు, గవిరెడ్డి సింహ, బండారు అప్పలనాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాడుగుల లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**వి మాడుగుల, జనవరి 18, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయులు ఎన్ టి రామారావు వర్ధంతి వేడుకలు మాడుగుల బస్టాండ్ ఆవరణములో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలదండలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉండూరు దేముడు తదితర నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ మాడుగుల మాజీ సర్పంచ్ జి సూర్యారావు టౌన్ ప్రధాన కార్యదర్శి క్లస్టర్ కన్వీనర్ వడ్డీ రాజకుమార్ క్లస్టర్ కన్వీనర్ బి శెట్టి విజయలక్ష్మి లెక్కల కాశి బాబు మజ్జి బాబ్జి షేక్ మస్తాన్ మరువాడ ఈశ్వరరావు మజ్జి లక్ష్మణరావు ఎంపీటీసీలు సర్పంచులు బూత్ కన్వీనర్లు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సంక్షేమ పథకాల అమలు చేసినది స్వర్గీయ ఎన్టీఆర్



**మునగపాక, జనవరి 18, మేజర్‌న్యూస్:** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వాడ్రా పల్లి గ్రామంలో కూటమి నాయకులు కలిసి అందరం ఎన్టీఆర్ కి పాలాభిషేకం చేసి పూలమాలతో సత్కరించి అలాగే ఈరోజు సాయంత్రం ఎన్టీఆర్ పేరుతో తీర్థం ఒక పండగ వాతావరణం లాగా జరుగుతుందని జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నర్సింగ్ రావు అన్నారు ఈ కార్యక్రమం లో తోటాడ మహిళలతో సేవ గరిడి చిటుకులు చిడతలు వాడ్రాపల్లి సేవకురిడి అలాగే ముగ్గుల పోటీ లో సైకిల్ మహిళల సే తాడు లాగడం ఇటువంటి సంస్కృతి కార్యక్రమంలో జరుగుచున్నవి ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు ఆడారి బాలాజీ జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నరసింగ రావు,జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు కాంద్రేగుల రాము, మల్ల శంకరు బూత్ కన్వీనర్ ఉల్లూరు సూరిబాబు ఆది బాబు తదితరులు పాల్గొన్నారు

## వాడ్రాపల్లిలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మునగపాక, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు, ప్రతి పేదవాని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని జనసేన నాయకుడు కొయిలాడ దశావతారం అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులుసూరిశెట్టి శివాజీ,మల్ల రాజేష్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మల్ల శేషు, గ్రామ టిడిపి శాఖ అధ్యక్షుడు ఆడారి బాలాజీ,కాండ్రేగుల నూక అప్పారావు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం మండల కమిటీ ఆధ్వర్యంలో యన్టీఆర్ వర్ధంతి



**కొత్తూరు, జనవరి 18, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ముప్పైవ వర్ధంతి ని పార్టీ కార్యాలయం లో ఆదివారం నిర్వహించారు. యన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్యమంత్రి గా పేద బడుగు వర్గాల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. పేద ప్రజలు అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ నియోజకవర్గం ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆగతముడి అరుణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మాధవరావు, పి ఏ సి యస్ చైర్మన్ మాతల గాంధీ, పార్టీ జిల్లా కార్యదర్శి గెడ్డవలస కమాలాకర రావు,సి హెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

## కొండయ్య పాలెంలో ఘనంగా సీతారాముల అభ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



**విమాడుగుల, జనవరి 18, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో కొండయ్య పాలెం గ్రామంలో సీతారామాంజనేయ తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు గ్రామ ప్రజలు ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు సాయంత్రం గ్రామ పెద్దలు యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు ఉట్టి కొట్టే పోటీలు పిల్లలకు క్విజ్ పోటీలు సైకిల్ సో పందాలు మ్యూజికల్ చర వంటి పోటీలునిర్వహించారు ఈ పోటీలో గెలుపొందిన వారికి గ్రామ పెద్దలు కొండయ్య వలస యూత్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశార.

# బడుగుల ఆశాజ్యోతి ఎన్టీఆర్

- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**ఆమదాలవలస, జనవరి 18, మేజర్‌న్యూస్:** పేదల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు నిలుస్తారని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆమదావలస పట్టణంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి బడుగుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. రాజకీయాలను అన్ని వర్గాల వారికి దగ్గరగా చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అన్నారు. రాజకీయ చైతన్యంతోనే ప్రజా చైతన్యం తద్వారా అభివృద్ధి జరుగుతుందని నమ్మిన వ్యక్తి అని తెలిపారు. ఆయన సేవలను బడుగు బలహీన వర్గాలు వారు మరువలేనివని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం గాడిన పడ్డాయి అన్నారు. గత పాలకులు కారణంగా సంక్షోభంలో పడిన రాష్ట్రాన్ని చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం వైపు నడిపిస్తున్నట్లు వివరించారు.అనంతరం రక్తదానశిబిరం నిర్వహించారు. యువత ఉత్సాహంగా రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా మరో నాలుగు ప్రాణాలు కాపాడవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణదానతో సమానమన్నారు. అనంతరం పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని వృద్ధురాలి మృతి



**బాడంగి, జనవరి 18, మేజర్‌న్యూస్:** బాడంగి మండలంలోని హరిజన పాల్తేరు గ్రామానికి చెందిన గుంట నారాయణమ్మ (85) ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నెలకొల్పింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఈ నెల 16వ తేదీ సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో చలిని నివారించుకోవడానికి నారాయణమ్మ కుంపటిని మంచం మీద ఉంచుకొని వెలిగించారు. మంట త్వరగా రాజేయాలనే ఉద్దేశంతో ఫ్యాన్ వేసి గాలివ్వడంతో, అనుకోకుండా ఆమె చీరకు నిప్పు అంటుకుంది. దీంతో ఆమెకు తీవ్ర కాలిన గాయాలు అయ్యాయి. తక్షణమే కుటుంబ సభ్యులు ఆమెను బాడంగి సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు. అయితే, చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి కుమార్తె అలజంగి సరోమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జె. తారకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. నారాయణమ్మకు ఇద్దరు కుమార్తెలు ఉండగా, భర్త గతంలోనే మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## వెదురువాడ గ్రామంలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**అచ్చుతాపురం, జనవరి 18, మేజర్‌న్యూస్:** వెదురువాడ గ్రామలో శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ మహెూత్సవ సందర్భంగా తేదీ 29/01/2026గురువారం నాడు అమ్మవారి జాతర సందర్భంగా అంగరంగ వైభవంగాపండగ మహెూత్సవానికి 18/01/2026 నాడు జిల్లా స్థాయిక్రికెట్ టోర్నమెంట్ ఈరోజు నుంచి ప్రారంభం అయ్యింది మొదట బహుమతి 20000 రెండవ బహుమతి12000 మూడవ బహుమతి 8000 నాలుగో బహుమతి 5000 ఈ కార్యక్రమం లో వెదురువాడ గ్రాము సర్పంచ్ కొయ్య శ్రీనివాస్ వైస్ సర్పంచ్ రాజేష్ సీర శ్రీనివాస్ కొయ్య మహాలక్ష్మి నాయుడు సి హెచ్ సత్యనారాయణ రాజు కె బాబూజీ కె శ్రీను పి రమేష్ అలాగే యూత్ సభ్యులు గ్రామ్ ప్రజలు పాల్గొన్నారు

## తాణాంలో ఎన్టీఆర్ వర్ధంతి



**పరవాడ, జనవరి 18, మేజర్‌న్యూస్:** తాణాం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుడికి ఘన నివాళులు అర్పించిన కన్నూరు వెంకటరమణ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ,పైల జగన్నాథరావు మాజీ జెడ్పీటీసీ ,పైల రామారావు మాజీ సర్పంచ్, 4 వార్డు మెంబర్ గొరుపూటి సన్యాసి నాయుడు ,12 వార్డు మెంబర్ వర్రీ వెంకటరమణ , టిడిపి మండల ఐ-టిడిపి ప్రధాన కార్యదర్శి,పైల అప్పారావు , టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు,గొరుపూటి ముత్యాల నాయుడు, టిడిపి గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు,రొంగల అప్పారావు టిడిపి మండల బిసి సెల్ ఉపాధ్యక్షుడు ,పైల ఈశ్వరరావు పెందుర్తి నియోజకవర్గం ఐ- టిడిపి ప్రధాన కార్యదర్శి,కూండ్రపు రమేష్ పెందుర్తి నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షుడు, కూండ్రపు రవి, పరవాడ మండలం టిడిపి ట్రేడర్ ప్రధాన కార్యదర్శి,గొరుపూటి నాయుడు గ్రామ పోలింగ్ బూత్ కన్వీనర్ డి ఎం ఎల్నాయుడు , టిడిపి సీనియర్ నాయకులు,అడ్డూరి శంకర్ టిడిపి సీనియర్ నాయకులు,గొరుపూటి కన్నం నాయుడు ,పైల నాయుడు , మరియు టిడిపి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు

**రామభద్రపురం, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఎస్ఐ వెలమల ప్రసాదరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేశారు. ఇటీవల కాలం లో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని సమాచారం రావడంతో ఈ వాహనాల తనిఖీలు పెద్ద ఎత్తున నిర్వహించారు. అలాగే ద్విచక్ర వాహనాలు కూడా తనిఖీ చేసి లైసెన్సు, సీబ ఎక్కు పరిశీలించారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, లేకపోతే పెద్ద ఎత్తున జరిమానా విధిస్తామని హెచ్చరించారు. మద్యంతాగి వాహనాలు నడపడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా విధించడం లేదని కోర్టుద్వారా శిక్షణలు విధిస్తున్నామని తెలిపారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



# నిజాయితీ.. వినయ గుణ సంపన్నులు.. అప్పల సూర్యనారాయణ..

**- సామాన్య జీవితం గడిపి ..ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండేవారు - అంకితభావంతో ప్రజలకు చేసిన సేవలు అజరామరం ఎంత చనువిచ్చిన ఎప్పుడు "సారు అని పిలిచే వారిని - సింపుల్ సిటీ ప్రజలకు అందుబాటులో ఉండే విధానం ఆయన ద్వారానే నేర్చుకున్నాను - దివంగత నేత గుండ అప్పల సూర్యనారాయణ సంతాప సభలో సేవలు స్మరిస్తూ భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, జనవరి 18, మేజర్‌న్యూస్:** గుండ అప్పల సూర్యనారాయణ సంతాప సభలో పాల్గొన్న తెదేపా పార్లమెంట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ మాట్లాడారు. దివంగత నేత, మాజీ మంత్రివర్యులు స్వర్గీయ గుండ అప్పల సూర్యనారాయణ సేవలు అజరామరమని, నీతి, నిజాయితీ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే తత్వం, సాధారణ జీవన విధానం, పదవులు కాదు ప్రజా సేవే ముఖ్యం అనే నినాదం కలిగిన మహనీయులు గుండ అప్పలసూరి నారాయణ అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీకాకుళం నగరం 80 ఫీట్ రోడ్ నందు తెదేపా పార్టీ జిల్లా కార్యాలయం సమావేశ మందిరంలో దివంగత నేత గుండ అప్పల సూర్యనారాయణ సంతాప సభను ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంతాప సభలో తెదేపా పార్లమెంటు పార్టీ జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ పాల్గొని నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నిరాడంబర జీవితం, నిజాయితీ, విశ్వాసనీయత కలిగిన నేత, యువతకు ప్రోత్సాహం, ప్రజలకు అందుబాటులో ఉండే తత్వం, పదవులు కాదు ప్రజాసేవ ముఖ్యం అనే నినాదంతో నిరంతరం ప్రజాహిత కార్యక్రమాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన మహనీయులు అప్పల సూర్యనారాయణ అని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఎల్లప్పుడూ చాలా ఆత్మీయంగా తండ్రి కుమారుల వలే ఉంటూ ఎన్నో సలహాలు సూచనలు అందించారని, ఆప్యాయత అనురాగాలను స్మరిస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి భవిష్యత్తులో స్వర్గీయ అప్పల సూర్యనారాయణ కుమారులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే వారి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆర్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేస్తానని, అవసరమైతే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని వారికి చేదోడుగా పనిచేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. విలువలతో కూడిన మహనీయులు గుండ అప్పల సూర్యనారాయణ అని ఆయన సేవలను స్మరిస్తూ అమర్రహే.. అమర్రహే.. జోహార్.. జోహార్.. గుండ అప్పల సూర్యనారాయణ అని నినాదించి అప్పల సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. త్వరలో దివంగత అప్పల సూర్యనారాయణ విగ్రహాన్ని మంచి స్థలం చూసి ఏర్పాటు చేసేందుకు బాధ్యతలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని స్వర్గలోక ప్రాప్తి కలగాలని సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.శ్రీకాకుళం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీలు, అభిమానులు, కార్యకర్తలు సంతాప సభలో నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులుపాండ్రంకి శంకర్, రూరల్ అధ్యక్షులు ముకళ్ళ శ్రీను, గోండు , పుప్పాల చిన్న మహాలక్ష్మి, బిజెపి శవ్వా న ఉమామహేశ్వరి, జామి భీమశంకర్, జనసేన సుశీల, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పైడిశెట్టి జయంతి, కొర్ను నాగార్జున ప్రతాప్, పి ఎం జె బాబు, పిరియ మాధవి, చిట్టి మోహన్, దివ్వల రమణమ్మ, ఎస్వీ రమణ మాదిగ, పి విజయరామ్, సింతు సుధాకర్, బడగల వెంకట అప్పారావు, కోరాడ హరిగోపాల్, దుంగ శ్రీధర్, కంచు దశరథ, పొట్నూరు కృష్ణ మూర్తి, కైబాడి రాజు, సురాడ అప్పన్న, మై లపల్లి నరసింహమూర్తి, కలగ జగదీష్, రంది అప్పలస్వామి, మల్ల అబ్బాయి నాయుడు, జి కోటేశ్వరరావు, డి జ్యోతి భాస్కర్, వెలమల శ్రీనివాసరావు, అంబటి వైకుంఠం, మాదారపు వెంకటేష్, పలువురు సీనియర్ నాయకులు మాట్లాడి అప్పలసూర్య నారాయణ చేసిన సేవలను కొనియాడారు.

## సంక్షేమ పథకాల ఆద్యుడు ఎన్టీఆర్



**నెల్లిమర్ల, జనవరి 18, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలకు ఆద్యుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మెన్, టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. ఎన్.టి.ఆర్ వర్ధంతి సందర్భంగా నెల్లిమర్లలోని రామతీర్థం జంక్షన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెరవేర్చుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సువ్వాడ రవి శేఖర్, మాజీ మండల అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, విశాఖ నార్త్ నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, క్లస్టర్ ఇన్చా ర్జి గేదెల రాజారావు, నెల్లిమర్గ నగర పంచాయతీ పార్టీ అధ్యక్షులు లెంక అప్పల నాయుడు, నగరపంచాయతీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యన్నారాయణ, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి తాడ్డి సత్యన్నారాయణ, ఎస్సీసెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, విజయనగరం పార్లమెంట్ సోషల్ మీడియా ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు కాళ్ల రాజశేఖర్, నల్లం శ్రీనువాసరావు, బొంతు వెంకట రమణ పాల్గొన్నారు.

## తెలుగుఆత్మగౌరవానికి... ప్రతి రూపం య. టి ఆర్ చింతల రామకృష్ణ



**జనవరి 18, మేజర్‌న్యూస్:** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ శ్రీ నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక.కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు.య టి ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్టీఆర్ గారు తెలుగు జాతి గర్వకారణమని, ఆయన నటనతో పాటు ప్రజాసేవలో చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పేదల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన సేవలు తరతరాలకు ఆదర్శమని తెలిపారు. ఎన్టీఆర్ గారి ఆశయాలు, విలువలు యువత తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఆయనకు ఘన నివాళులు అర్పించారు... ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్ట్.మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరవు తెలుగుదేశం నాయకులు చింతలు. చిన్నమ్మ తల్లి . మజ్జి. రమేశ్ .నీటి సంఘము అధ్యక్షుడు. పూడి రామానాయుడు. నాగేశ్వరరావు అధికశాక్యలో. కార్యా కర్తలు పలుగున్నారు

## కోడి పందేలు, బల్లాటలపై పోలీసుల దాడులు

**- నలుగురు నిందితులు, 2 కోళ్లు, రూ.1260/- నగదు స్వాధీనం**



**కశింకోట(అనకాపల్లి), జనవరి 18, మేజర్‌న్యూస్:** స్థానిక కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో పాత కన్నూరుపాలెం, మోసయ్యపేట గ్రామాల అవుట్‌స్కర్ట్స్‌లో కోడి పందేలు, బల్లాటలపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడులు కశింకోట సీఐ ఏ. స్వామి నాయుడు మార్గదర్శకత్వంలో ఎస్ఐ లక్ష్మణ రావు తన సిబ్బందితో నిర్వహించారు. పాతకన్నూరుపాలెం గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో నిర్వహించిన దాడిలో ఇద్దరూ నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి రెండు కోళ్లు, రూ. 540/- నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మోసయ్యపేట గ్రామం అవుట్‌స్కర్ట్స్‌లో నిర్వహించిన దాడిలో బల్లాటలో ఇద్దరు నిందితులు పట్టుబడి, వారి వద్ద నుండి ఒక నెంబర్ పట్ట, రూ.720/- నగదు, వెరసి మొత్తంగా నలుగురు నిందితులు, 2 కోళ్లు, రూ. 1260/- నగదు స్వాధీనం చేసుకొని, సంబంధిత కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని కశింకోట సీఐ స్వామినాయుడు తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా బొబ్బిలి కోటలో ఘన నివాళులు



**బొబ్బిలి, జనవరి 18, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఈరోజు బొబ్బిలి కోటలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్ ఆధ్వర్యంలో దక్షిణ దేవిడీ జంక్షన్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం, బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి నాయుడు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ , బొబ్బిలి పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కళ్యంపూడి లక్ష్మి, టీడీపీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మృతుల సేతువై పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**బాడంగి, జనవరి 18, మేజర్‌న్యూస్:** కోడూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యాసంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ఎన్నాళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు పరస్పరం యోగక్షేమాలు తెలుసుకుంటూ అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సమ్మేళనం ఉల్లాసంగా సాగింది. మళ్లీ కలుద్దామన్న ఆశతో పూర్వ విద్యార్థులు సంతోషంగా వీడ్కోలు తీసుకున్నారు.

## ఘనంగా మాజీ సీఎం ఎంటి రామారావు 30వ వర్ధంతి



**లక్క వరపు కోట, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండలం లో మాజీ సీఎం టీడీపీ పార్టీ నిర్మాత సినీ నటులు నంద మూరి తారక రామారావు 30 వ వర్ధంతి ని టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పల రాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఎల్ కోట హాస్టల్ జంక్షన్ వద్ద గల ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది మొదట గా ఎన్ టి ఆర్ విగ్రహం కి రాంప్రసాద్ ఇతర సీనియర్ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఎన్ టి ఆర్ అమర్ రహే అని నినాదాలు చేశారు ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఆత్మ గౌరవం కోసం పట్టు వదలకు అప్పటి కాంగ్రెస్ పాలకులతో పోరాడి తెలుగు దేశం పార్టీ ఏర్పాటు చేసి మొదటి ఎన్నికల్లో నే అఖండ మెజారిటీ తో గెలిచి తెలుగు వారి సత్తాను అప్పటి కేంద్రం లోని పాలకులకు చూపించి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండెల్లో ఛిర స్థాయి గా ఎన్ టి ఆర్ నిలిచి పోయారు అని టీడీపీ పార్టీ అంటే పేద వారి కోసం తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం ఏర్పడిన పార్టీ అని నిరూపించిన మహనీయయున్ని ఈ వర్ధంతి రోజున స్మరణ చేసుకోవడం ప్రతి తెలుగు బిడ్డ అలాగే తెలుగు దేశం పార్టీ నాయకుల కార్యకర్తల బాధ్యత గా రాం ప్రసాద్ పేర్కొన్నారు అయన ఏ లక్ష్యం తో ఈ పార్టీ ని స్థాపించిరో ఆ లక్ష్యం మేరకు నేటి టీడీపీ పార్టీ అది నేత నారా చంద్రబాబు అలాగే టీడీపీ నాయకులు ఎన్ టి ఆర్ బాటలో నడుస్తూ ప్రజలకు మంచి జరిగే అనేక పథకాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో మండలం లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు వివద కోర్పొరేషన్ ల అధ్యక్షులు డైరెక్టర్ లు సర్పంచ్ లు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## జరజాపుపేటలో పూర్వ విద్యార్థుల కలయిక



**నెల్లిమర్ల, జనవరి 18, మేజర్‌న్యూస్:** వారంతా 22 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు. ఉద్యోగరీత్యా రాష్ట్రంలోని వేరు వేరు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వగ్రామం నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట లో ఆదివారం వారంతా ఒకే చోట కలుసుకున్నారు. ఒకరు కాదు... ఇద్దరు కాదు... ఏకంగా 65 మంది విద్యార్థులు,, విద్యార్థినులు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో వారిలో ఆనందం ఉప్పొంగింది. జరజాపుపేట ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా సుదీర్ఘకాలం తరువాత ఒకే చోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. పరస్పరం యోగక్షేమాలు తెలుసుకొని ఉద్విగ్న భరితులయ్యారు. ఆనందంతో అనుభూతి చెంది ఆనంద భాష్పాలు రాల్చారు. పాఠశాల విద్య కాలాన్ని, ఆనాటి సంఘటనలను గుర్తుకు తెచ్చుకొన్నారు. అప్పటి గురువులతో గడిపిన రోజులు, వారు చెప్పిన క్రమశిక్షణ పాఠాలు నెమరు వేసుకున్నారు. కేరింతలు కొట్టారు. నృత్యాలు చేశారు. తమ సహవిద్యార్థి ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ 2025 లో స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్) ఉపాధ్యాయుడిగా ఎంపికైన గిడిజాల ప్రదీప్ కుమార్ ను స్నేహితులందరూ ఘనంగా సత్కరించారు. ప్రదీప్ కుమార్ కృషిని, విజయాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమానికి అదే బ్యాచ్ విద్యార్థులు , ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ అవనాపు భాను ప్రకాష్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాసాడ సన్నిబాబు , పలు శాఖల ఉద్యోగులుగా స్థిరపడిన పూర్వ విద్యార్థులు, సహ విద్యార్థినులు హాజరయ్యారు.

## తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ సజీవులే

### - ఎన్టీఆర్ సేవలను గుర్తు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు

పూసపాటిరేగ, జనవరి 18, మేజర్ న్యూస్: తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ సజీవంగా ప్రజల గుండెల్లో నిలిచే ఉంటారని ఈ సందర్భంగా



తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ తెలుగుజాతికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పూసపాటిరేగ రాజు వీధిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తెలుగు తమ్ముళ్లు ఆదివారం ఘనంగా జోహార్లు అర్పించారు. అదే విధంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. చిత్రసీమలో వెండి తెరపై వివిధ పాత్రలో తన నటన కౌశభాన్ని ప్రదర్శించిన ఎన్టీఆర్ హనతకాలంలోనే తెదేపా పార్టీని స్థాపించి అఖండ మెజార్టీతో ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ పేదలకు కూడు గూడు గుడ్డ అనే నినాదాలతో అధికారం చేపట్టిన ఎన్టీఆర్ పేదల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు చేపట్టారని ఈ సందర్భంగా ఎన్టీఆర్ సేవలను గుర్తు చేశారు. అదే బాటలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అహర్నిశలు శ్రమిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మహంతి శంకర్రావు, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చిన్ననాయుడు, రాష్ట్ర కార్యదర్శి తమ్మి నాయుడు, మండల కార్యదర్శి సన్యాసినాయుడు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువులమ్మ చెట్టు నీడలో.. పూర్వ విద్యార్థుల కలయిక

ఎక్కడో పుట్టి... ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టు నీడలో కలిసిన నాటి గురువులను కలిసిన పూర్వ విద్యార్థులకు సంతోషానికి అవధులు లేవు. తమ గురుదక్షిణ వలన తాము వివిధ స్థాయిల్లో ఉన్నత స్థానాలకు ఎదిగామని గురువులు పెట్టిన విద్యాభిక్ష వలనే అంటూ నాటు గురువులకు పూర్వ విద్యార్థులు పాదాభివందనం చేయడమే కాకుండా వారిని ఘనంగా సత్కరించి, నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని, గురువుల



ఆశీస్సులు పూర్వ విద్యార్థులు పొంది గురువులను ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి వెళితే పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-06 బ్యాచ్కు చెందిన నాటి విద్యార్థులు తమనాటి గురువులను పండగ వాతావరణం లో ఒకే వేదికపై సత్కరించుకోవాలని ఆలోచన మెదిలింది. ఇందుకుగాను 120 మంది నాటి విద్యార్థులు ఒక్కటై పదవి విరమణ పొందిన ఉన్నత ఉపాధ్యాయులతో పాటు అప్పటి ఉపాధ్యాయులను కూడా పూసపాటిరేగ చెప్పి ఉన్నత పాఠశాల ఆభరణలో ఉన్న చిట్టి నీడలోనే వేదికను ఏర్పాటు చేసి అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పట్లో తమను తిట్టడమే కాకుండా కొట్టడం వలన కూడా తాము ఈ స్థాయికి ఇదిగామని తమకు గురువులుగా విద్యాభిక్ష పెట్టడం వలనే వివిధ రంగాలలో ఉన్నత స్థాయికి ఇదిగా మంటూ నాటి ఉపాధ్యాయులు వద్ద తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో నాటి గురువులు ఉప్పొంగిపోయారు. గురువుల సంతోషానికి అవధులే లేకుండా పోయాయి. అదే సందర్భంలో గురువులను సత్కరించడమే కాకుండా గురువుల పాదాలకు పాదాభివందనం చేసి వారి ఆశీస్సులు కూడా నాటి విద్యార్థులు పొందారు. ఇదే వేదికపై మాట్లాడిన నాటి ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు చూపించిన ఆదరాభిమానాలను కొనులారా చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. నేటి విద్యా విధానంలో మానవత్వం మంట కలిసి పోతున్నాయని, విద్యా విధానములో నూతన పోకడలు రావడం వలన విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యాబోధన చేయలేని పరిస్థితి ఏర్పడిందంటూ నాటి గురువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి తరుణంలో పూర్వ విద్యార్థులు చూపించిన ఆదరాభిమానాలు ఎంతో సంతోషాన్ని కలిగించాయి అంటూ ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చూపిన ఆదరాభిమానాలను కొనియాడారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతిరూపం ఎన్టీఆర్

### - వైస్ ఎంపీపీ పాలవలస గౌరు

**బాడంగి, జనవరి 18, మేజర్‌న్యూస్:** చరిత్ర గతిని మార్చిన మహనీయుడు, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా బాడంగి మండలంలోని గజరాయిని వలస గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి వైస్ ఎంపీపీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పాలవలస గౌరు మాట్లాడుతూ, "ఎన్టీఆర్ సినీ వినీలాకాశంలో ధృవతార, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడు. తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరదాత్తుడు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో చాటిచెప్పిన మహెూన్నత నాయకుడు ఎన్టీఆరు అని కొనియాడారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చిన



దయార్ద్ర హృదయం, సమాజిక భద్రతా పెన్షన్లతో వృద్ధులకు భరోసా, పక్కా ఇళ్ల నిర్మాణంతో నిరాశ్రయులకు ఆశ్రయం, రైతులకు విద్యుత్ సౌకర్యం, మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వయంపాలనకు బలం, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు కల్పించిన దూరదృష్టి గల నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి ఊపిరి పోసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన వేసిన బాట ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని పాలవలస గౌరు అన్నారు. చివరగా స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

# ఘనంగా ఎన్ టి ఆర్ వర్ధంతి వేడుకలు

**– పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు ఎన్టీఆర్..ఎంపీపీ రామారావు – ఎన్ టి ఆర్ విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులర్పించిన టిడిపి నాయకులు – పాల్గొన్న ఎంపీపీ బొంగు సురేష్ తవిటినాయుడు,సత్తిబాబు,విజయవాంకుసం...**



**గరుగుబిల్లి ,జనవరి 18, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరడాన నారాయ ణస్వామి ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ నందమూరి తారకరామా రావు వర్ధంతి వేడుకలలో భాగముగా ఉల్లిభద్ర సమీపంలోని తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ వద్ద నందమూరి తారకరామారావు విగ్ర హంకు ఎంపీపీ ఉరిటి రామారావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన తవిటినాయుడు, జియ్య మ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తిబాబు), ముదిలిబాబు విజయవాంకుసం తదితరులు పూలమాలలు వేసి ఘనశీగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీపీ ఉరిటి రామారావు మాట్లా డుతూ స్వర్గీయ ఎన్ టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద ప్రజల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టార న్నారు.ఎన్ టి రామారావు సినీ రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజుగా ఎదిగారని ఎంపీపీ రామారావు తెలిపారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన తవిటినాయుడు మాట్లాడుతూ పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో ఎన్టీఆర్ అధికారంలోకి రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరడాన నారాయ ణస్వామి , అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తిబాబు) జిల్లా టిడిపి కార్యదర్శి ఎం బి విజయవాం కుసం, పెద్దింటి పూర్ణచంద్రరావు, గొట్టాపు లక్ష్మశీనాయుడు, బోను సత్యనారాయణ మాస్టారు, గుంట్రెడ్డి అప్పల నాయుడు,చౌక్కాపు దామో దరనాయుడు, గంట నాగరాజు తది తరులు పాల్గొన్నారు.

# పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**– తోటపల్లిలో ఘనంగా ఎన్ టి ఆర్ వర్ధంతి వేడుకలు**

**– అక్కేన మదు, అంబటి రాంబాబు, పకీరునాయుడు...**



**గరుగుబిల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:**తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వ హించారు.ఈసందర్భంగా తోటపల్లి గ్రామంలోని ఎన్ టి ఆర్ విగ్రహంకు రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకా డమీ డైరెక్టర్ అంబటి తవిటి నాయుడు(రాంబాబు), ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు,తోటపల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునా యుడు, సంతోషపురం ఎంపిటిసి ప్రతినిధి యామల శ్రీనివాసరావు తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనశీగా నివాళులర్పించారు.అదే విధంగా ఎన్ టి ఆర్ వర్ధంతి వేడుకలు సందర్భంగా నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు.ఈసంద ర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదన రావు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్ టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద ప్రజల సంక్షేమం కోసం పలుసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబా బు) మాట్లాడుతూ ఎన్ టి రామా రావు సినీ రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజుగా ఎదిగా రని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి యామల శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకులు ఎం కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకాపు వీధిలో ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి

**పాలకొండ, జనవరి 18, మేజర్‌న్యూస్:** పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పడాల. భూదేవి గారు ఆదేశాల మేరకు పాలకొండ నగర పంచాయతీ పరిధిలో 17 వార్డు మాజీ కౌన్సిలర్ అలాగే తెలుగుదేశం టౌన్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుమ్మడి సింహాద్రి ఆధ్వర్యంలో కథానాయకుడిగా, ప్రజానాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సొంతం చేసుకున్న మహనీయుడు క్రీస్తు శేషులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పెద్ద కాపు వీధి సెంటర్లో ఉన్న కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ కింజరాపు ఎర్రమనాయుడు గారు విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ముంజేటి త్రినాధరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు మజ్జి జయశంకర్, తెలుగుదేశం మహిళా కార్యకర్తలు బొమ్మలాట స్వర్ణ రాణి, మాజీ కోట దుర్గమ్మ చైర్మన్ శాసపు సర్వరావు, టిడిపి కార్యకర్తలు వావలపల్లి



రమణమూర్తి, కనపాక ధనుంజరావు, కోట విశ్వేశ్వరరావు, ఎన్ని బాబ్జి నాయుడు,బొత్స రఘునాయుడు, నగరపు శ్రీరాముల నాయుడు, బొత్స దుర్గారావు, లాస గణపతి,గుమ్మడి ఉమామహేశ్వరరావు, శాసపు చిన్నయ్య, దుప్పాడ నారాయణరావు, మాంతి దుర్గారావు, పామోటు పెంట నాయుడు, గుమ్మడి గోవింద, వారడ ధనంజయ నాయుడు, దుమ్మిదు దుర్గారావు, దుప్పాడ సిమ్మి నాయుడు, దుప్పాడ సూర్యనారాయణ, దుప్పాడ దుర్గారావుతెలుగుదేశం కార్యకర్తలు తదితరులు ఈ వర్ధంతిలో పాల్గొన్నారు.

# ఉల్లిభద్రలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**గరుగుబిల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–2006 సంవ త్సరం మధ్యలో 10వ తరగతి చదువుకున్న"పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక" కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.ఈసంద ర్భంగా పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక నిర్వ హించిన సందర్భంగా చదువు కున్న రోజుల్లో తమ పాత జ్ఞాపకా లను గుర్తు చేసుకున్నారు.అదే విధంగా విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని వారి వారి కుటుంబ పరిస్థితులు మరియు యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు.పాఠ శాలలో చదువుకున్న సమయంలో గత స్మృతులను నెమరు వేసుకున్నా రు.పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక సందర్భముగా పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అందర ము ఒకే చోట కలవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ముదిలి శంకరావు, నక్కెర్ల భాస్కరరావు, నక్కెర్ల శివప్రసాద్, లచ్చిరెడ్డి కేశవ నాయుడు, మరడాన శంకరరావు, సతిపిడకల రమేష్, నారాయణ పురం మహేష్, కర్రీ బాలకృష్ణ, పాలెల పోలయ్య ,చిట్టి సరస్వతి, పెనుగంటి సుగుణ, పొదుగు ఊర్మిళ, శెట్టి భారతి,పూడి రాజేశ్వరి, బోనెల మరియమ్మ లు ఈసందర్భంగా పేర్కొన్నారు.

# డి ఎస్ సి ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**– సన్మానించిన బోను సత్యనారా యణమాస్టారు, బోను శివ**

**– శాలువ కప్పి సన్మానించిన సత్యనా రాయణమాస్టారు,బోను శివ**

**– బ్రహ్మశ్రీ అంపోలు రమణశర్మకు ఘన సత్కారం**



**గరుగుబిల్లి, జనవరి 18, మేజర్‌న్యూస్:** సంక్రాంతి సంబరాలలో భాగముగా మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో ఇటీవల ప్రభు త్వం నిర్వహించిన ఉపాధ్యాయ పోస్టుల రాత పరీక్షలో ఉపాధ్యాయ పోస్టులు సాధించిన అరసాడ అశోక్, గడిదేసి గంగులు, గడిదేశి ఉమలను ఘనంగా సత్కరించారు.ఈమేరకు రావుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోను సత్యనారాయణ మాస్టారు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ ఆధ్వర్యంలో సన్మానించారు.గ్రామములోని బజారు వీధి రామ మందిరం వద్ద నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో భాగముగా ఉపాధ్యాయ పోస్టులు సాధించిన అరసాడ అశోక్ తో పాటు గడిదేసి గంగులు, గడిదేశి ఉమలను గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోన సత్యనారాయణ మాస్టారుతో పాటు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, గుల్ల వెంకట నాయుడు మాస్టారులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.అదే విధం గా ధనుర్మాసం నెల రోజులు గ్రామం లో నిర్వహించిన మేలుకొలుపులు కార్యక్రమంలో భాగంగా బ్రహ్మశ్రీ అంపోలు రమణ శర్మతో పాటు మేలుకొలుపు బృంద సభ్యులను గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోను సత్యనారాయణ మాస్టారుతో పాటు మండల జనసేన పార్టీ అధ్య క్షులు బోను శివ తదితరులు ఘనంగా సత్కరించారు.ఈకార్య క్రమంలో పలువురు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు ఘననివాళి



**మక్కువ, జనవరి 18, మేజర్‌న్యూస్:** విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు , ఆంధ్ర ప్రజల ఆరాధ్య దైవం , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని మక్కువ తెలుగు దేశం పార్టీ శ్రేణులు ఘన నివాళి అర్పించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన మక్కువ లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. తెలుగు జాతి గర్వింపదగిన నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు అన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దాసరి కేశవరావు , చౌక్కాపు బుచ్చినాయుడు , గొంగాడ భూషణరావు , కోట శంకర నాయుడు , రెడ్డి కృష్ణ నాయుడు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు...

**సీతానగరం, జనవరి 18, మేజర్‌న్యూస్:** మండలంలో పేకాట ఆడుతున్న నలుగురు పేకాటరాయుళ్లను ఎస్ ఐ హేమలత తన సిబ్బందితో పట్టుకోవడం జరిగింది. ఆమె అందించిన వివరాల ప్రకారం. స్థానికులు అందించిన సమాచారం మేరకు కోట సీతారామపురం గ్రామ శివారులో పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని జరిగిందని వీళ్లు దగ్గర్నుంచి 7 వేల 160 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని వీళ్ళ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు.